

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 331 • పేజీలు : 12 • శుక్రవారం 23 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## హసీనాను అప్పగించండి

- భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ..



**న్యూఢిల్లీ,ఆగస్టు 22 :** షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు మిగతా 7లో

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

- ప్రయాణికులను దింపేసి చెక్ చేసిన అధికారులు



**ముంబై,ఆగస్టు 23 :** ఇటీవల కాలంలో దేశంలో బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. అనేక ప్రాంతాల్లో స్కూల్స్, మాల్స్, ఆస్పత్రులు, విమానాల్లో బాంబులు ఉన్నాయని బెదిరింపులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన మిగతా 7లో

## కవితకు మరోసారి అస్వస్థత

- కవితను ఎయిమ్స్‌కు తరలింపు



**న్యూఢిల్లీ,ఆగస్టు 22 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. గైనిక్ సమస్యతోపాటు వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ మేరకు జైలు డాక్టర్ల సిఫార్సు మేరకు వైద్య పరీక్షల నిమ్మిత్తం ఎమ్మెల్సీ కవితను తీహార్ జైలు అధి.కారులు ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలి ంచారు. ఆస్పత్రికి చేరుకున్న వెంటనే ఆమెకు వైద్య పరీక్షలు మిగతా 7లో

## పశ్చిమాసియాలో సంక్షోభాలు

- ◆ యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు..
- ◆ సామాన్యుల ప్రాణాలు కోల్పోవడం మానవాళికే సవాల్
- ◆ అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది
- ◆ ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం..
- ◆ చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం
- ◆ పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోదీ



**వార్సా,ఆగస్టు 23 :** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరి ష్కా రం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదిం పుల ద్వారా ఈ ప్రాంతాల్లో మిగతా 7లో







## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

ఫార్మా కంపెనీని పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

- ◆ విశాఖలోని మెడికవర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం
- ◆ ఫార్మా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు..
- ◆ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన..
- ◆ ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం..
- ◆ తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు..
- ◆ స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు..
- ◆ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు
- ◆ అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ
- ◆ పరిశ్రమలో పూర్తిస్థాయి భద్రత చేపట్టలేదు..
- ◆ ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం

**విశాఖ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో అచ్యుతాపురం సెజ్ లో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న, క్షత గాత్రులను సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పరామర్శించారు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయం విశాఖ నగరానికి చేరుకు న్నారు. స్థానిక మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, ఒక్కొక్కరిని మిగతా 7లో

## గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు



- ◆ పంచాయతీల్లో మలిదశ విప్లవం..
- ◆ స్వాతంత్ర్య దినోత్సవ రోజు మా చిత్తశుద్ధి ఏంటో చూపించాం..
- ◆ మన గ్రామాలను మనమే పరిపాలించుకోవాలి
- ◆ గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నాం..
- ◆ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**మంగళగిరి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** పంచాయతీల్లో మలిదశ విప్లవం ఉంటుందని జనసేన చీఫ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని మిగతా 7లో

## బాధితులకు అండగా ఉంటాం



- మృతుల కుటుంబాలకు కంపెనీ నుంచి పరిహారం..
- ఇప్పటికే కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశాం..
- మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదం దిగ్భ్రాంతి కలిగించిందని మంత్రి కొల్లు మిగతా 7లో

## ఎపిలో పెరిగిన దారుణాలు?

- ◆ చంద్రబాబూ..ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏముంటుంది?
- ◆ మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు కూడా లేవు..
- ◆ తాడిపత్రిలో జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ
- ◆ వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




**అమరావతి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ప్రస్తుతం ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు కూడా లేవని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 7లో

## ఉద్యోగ సంఘాలకు శుభవార్త



- ◆ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల
- ◆ ఎక్సైజ్ శాఖ మినహా 14 శాఖలకు ఈ ఉత్తర్వులు వర్తింపు..

**అమరావతి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఏపీలో కూటమి సర్కార్ ఉద్యోగ సంఘాలకు గుడ్ న్యూస్ చెప్పింది. గత ఐదేళ్లుగా మిగతా 7లో

## తక్షణమే విధుల్లోకి రండి..

- ◆ మీ ఆందోళనతో పేదలు నష్టపోకూడదు..
- ◆ మీపై అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం..
- ◆ వైద్యులకు సుప్రీంకోర్టు సూచన



**న్యూఢిల్లీ,ఆగస్టు 22 :** ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన మిగతా 7లో

## ఒంగోలును మరింత అభివృద్ధి చేస్తాం



- ఎయిర్‌పోర్టులు,పోర్టుల వంటి మౌలిక సదుపాయాల విస్తరణతో ఎపి మరింత అభివృద్ధి
- ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్టు అవసరం : ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

**ఒంగోలు,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఎయిర్ పోర్టులు, పోర్టుల వంటి మౌలిక సదుపాయాల విస్తరణతోనే ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఒంగోలు పార్లమెంటు సభ్యులు (ఎంపీ) మాగుంట శ్రీనివాసులురెడ్డిఅన్నారు. ఒం గోలులో ఎయిర్ పోర్టు మిగతా 7లో



## తమిళనాట మరో కొత్తపార్టీ

- ◆ పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్
- ◆ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు విజయ్
- ◆ లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం
- ◆ అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం..

**చెన్నై,ఆగస్టు 23 :** తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం మిగతా 7లో

## ఎపిపై భారీగా రుతపవనాల ప్రభావం..!



- ◆ ఎపిలో 3 రోజులు పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ◆ కొన్నిచోట్ల ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం
- ◆ 30-40 కిలోమీటర్ల వేగముతో గాలులు వీచే అవకాశం
- ◆ వెల్లడించిన అమరావతి వాతావరణ కేంద్రం

**అమరావతి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఏపీలో రాబోయే మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం ఉంటుందని మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మన 'ప్రకాశం'

భారతీయుడి ఆత్మగౌరవానికి,తెలుగువాడి ఆత్మస్థైర్యానికి, ఆంధ్రపౌరుషానికి నిలువెత్తు నిదర్శనం టంగుటూరి ప్రకాశం.ప్రకాశమానమైన ప్రతిభ,అచంచలమైన దేశభక్తి,ప్రజానురక్తి ప్రకాశంపంతులును స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ప్రత్యేకంగా నిలిపాయి.ప్రజల కోసమే జీవించారు,పేదల కోసమే తపించారు,ప్రజల మధ్యనే చరించారు.ప్రకాశం పంతులు నూటికి నూరుశాతం ప్రజానాయకుడు.ధీరోదాత్తుడు,త్యాగధనుడు.ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రి.పైకి మహోగ్రరూపంగా కనిపించినా,లోపల మెత్తటి మనిషి. ఆగ్రహానికి ప్రతిరూపంగా అనిపించినా,శాంతి కాముకుడు.బ్రిటిష్ వారికి రొమ్ము చూపించి... దమ్ముంటే కాల్చండని సవాలు విసిరిన అత్యంత సాహసవంతుడు.న్యాయవాద వృత్తి ద్వారా ధర్మమార్గంలో వందల్ల క్రితమేలక్షల రూపాయలుసంపాయించి ఘటికుడు.ఆ మొత్తాన్ని ప్రజల కోసం,దేశ స్వాతంత్ర్యం కోసం త్యజించిన అనంత దానినిరతుడు.పదవుల కోసం పాకులాడకుండా పనిచేసుకుంటూ వెళ్లిపోయిన కర్మయోగి.ఆయన జీవితం చిత్రవిచిత్రాల సంగమం.క్రికెట్ గొప్పగా ఆడేవాడు,పద్యాలు పాడేవాడు,నాటకాలు వేసేవాడు.చిన్నప్పుడే తన చుట్టూ వందలమంది తిరిగేవారు.నాటకాల్లో స్త్రీపాత్రలు కూడా పోషించి అద్భుతంగా మెప్పించేవాడు.మంచిరూపం,కంచుకంఠం.తన సహజ నటనా ప్రతిభతో 'రంగస్థల నక్షత్రమ్' బిరుదును గెలుచుకున్నారు.కానీ,నిజజీవితంలో నటించడం తెలియని స్ఫటిక సదృశుడు.మద్రాస్ లో హైకోర్టు న్యాయవాదిగా ప్రభవించిన కాలంలో ఆయన వైభవం అంబరచుంబితం. 'లా టైమ్స్' అనే పత్రిక నడిపేవారు.న్యాయవాద వృత్తికి సంబంధించిన గొప్ప పత్రికగా అది రాణకెక్కింది.ఆయన వైభవాన్ని చూసి 'ప్రిన్స్ ఆఫ్ మద్రాస్' అని పిలిచేవారు.ఆ కాలంలో మద్రాసు న్యాయక్షేత్రంలో ఇంగ్లిష్,తమిళులదే ఆధిపత్యం.అటువంటి సమయంలో, అక్కడ బారిస్టర్ గా ప్రసిద్ధమైన తొలి తెలుగువాడు కూడా ఆయనే.బారిష్టర్ కోర్సులో లండన్ లో 'ప్రశంసాపత్రాన్ని' దక్కించుకున్న ప్రతిభాశాలి.అప్పటి ఆయన నెలసరి ఆదాయం సుమారు మూడు లక్షల రూపాయలు ఉండేది.అప్పుడు బంగారం ధర తులం మూడు రూపాయలు ఉండేది.దానిని బట్టి లెక్కవేస్తే ,ఈరోజు లెక్కల ప్రకారం కోట్లాది రూపాయలు ఆయన నెలవారీ ఆదాయం.మద్రాస్, ఊటీ, రాజమహేంద్ర వరం, ఒంగోలు,వినోదరాయునిపాలెంలో లెక్కలేనన్ని ఆస్తులు ఉండేవి. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర 100ఎకరాల భూమి ఉండేది. ఎన్నో భూములు,ఎన్నో భవనాలు,ఎంతో బంగారం, మరెంతో డబ్బు అన్నీ స్వరాజ్యం కోసమే ఖర్చు పెట్టేశారు.చివరకు తనకంటూ ఒక్కరూపాయి కూడా మిగులుల్చుకోని దానగుణధనుడు.కటిక పేదరికం అనుభవించినా,ఒక్క కన్నీటి చుక్క రాల్చలేదు.చివరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసమే కష్టపడ్డారు.పేదరికాన్ని ఏనాడూ తక్కువగా చూడలేదు.ఐశ్వర్యాన్నీ,వైభవాన్నీ ఏనాడూ గొప్పగా భావించలేదు.తన ధర్మార్జన ప్రజల కోసం,దేశం కోసం వెచ్చించానేనేగొప్ప ఆత్మతృప్తి ఆయన నిలుపుకున్న ఆస్తి.మద్రాస్ లో సైమన్ కమీషన్ ను ఎదిరించిన సంఘటన ఒక్కటే కాదు,ఆయన జీవితంలో అటువంటి సంఘటనలెన్నో ఉన్నాయి.అన్నీ చరిత్రకెక్కినవే."చూద్దాం తమాషా..." అనేది ఆయన ఊతపదం.తెలంగాణలో రజాకార్ల అరాచకాలు జరుగుతున్నప్పుడుఎవరు వారించినా వినకుండా తెలంగాణ ప్రాంతానికి వెళ్లి ప్రజలవైపు నిలిచాడు.రజాకార్ల నాయకుడు ఖాసీం రిజ్వీని కలిసి హితోపదేశం చేశాడు.ఆ ధైర్యాన్ని చూసి రజాకార్లు సైతం ప్రకాశంకు శాల్యూట్ చేశారు.ఇక అప్పుడు తెలంగాణ ప్రజలు కురిపించిన ప్రేమ గురించి చెప్పనక్కర్లేదు! తమకోసం నడచివచ్చిన దైవంలా భావించి గుండెల్లో నిలుపుకున్నారు.జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలను కూడా లెక్కచేయకుండా హైదరాబాద్ రాష్ట్రంలో సందర్శించి ప్రజాపక్షం వహించిన ప్రజలమనిషి.ఎక్కడ అలజడి,అల్లకల్లోలం జరిగితే అక్కడికి వెళ్లిపోయేవాడు.మోప్లా తిరుగుబాటు సమయంలో కేరళ,హిందూ – ముస్లిం ఘర్షణలు జరిగినప్పుడు ముల్తాన్,అకాలీ సత్యాగ్రహం సమయంలో పంజాబ్ పర్యటించి,అక్కడి ప్రజలకు అండగా నిలిచారు.కేరళలో ముస్లిం –హిందువుల మధ్య తగాదా వచ్చినప్పుడు,ఇరువర్గాల నాయకులను పిలిపించి మాట్లాడి,శాంతి స్థాపన చేశారు.రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ,రెవిన్యూ మంత్రిగా బాధ్యతలు నిర్వహించినా ఎక్కువకాలం ఆ పదవుల్లో ఉండలేక పోయారు.ముక్కుసూటితనం, నిజాయితీ,నిబద్ధత, పేదలపక్షపాతం మొదలైన ఆయనలోని సద్గుణాలు కొందరు పెద్దలకు నచ్చలేదు.ఆయనపై తెరవెనుక కుట్రలు పన్నారు,కుళ్ళు రాజకీయాలు చేశారు. అయినప్పటికీ!ఆయన ఎవరికీ వెరవలేదు,దేనికీ భయపడలేదు.తన నాయకత్వంలో,కొన్ని వేలమందితో గుంటూరులో సహాయనిరాకరణ ఉద్యమం నిర్వహించారు.ఆ ఉద్యమం జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు,గౌరవం తెచ్చిపెట్టాయి.గ్రామీణ వ్యవస్థపై ఆయనకు అపారమైన గౌరవం.భారతదేశ శక్తి మొత్తం పల్లెల్లో ఉందని చెప్పేవారు.ఆ స్ఫూర్తితోనే 'గ్రామీణ విశ్వవిద్యాలయం' నెలకొల్పారు.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన ఆయన ప్రేరణే.కృష్ణా బ్యారేజి నిర్మాణం ఆయన చలువే.వ్యవసాయ నీటి ప్రాజెక్టుల నిర్మాణం ఆయన ఆశయమే.జస్టిస్ కోకా సుబ్బారావును ఏరికోరి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ప్రదాన న్యాయమూర్తిగాతెప్పించుకున్నారు.గోవింద్ మీనన్ ను ఆ పదవిలో ఉంచాలని జవహర్ లాల్ నెహ్రూ దగ్గర రాజాజీ విశ్వప్రయత్నం చేశారు.ప్రకాశంపంతులు పట్టుబట్టి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు మొట్టమొదటి చీఫ్ జస్టిస్ గాకోకా సుబ్బారావును ఎంపికయ్యేలా చేశారు. 1966లో సుప్రీంకోర్టుచీఫ్ జస్టిస్ గా ఎంపికై,తొలి తెలుగువాడిగాకోకా సుబ్బారావు చరిత్రకెక్కారు.ఈ చరిత్ర వెనుక ప్రకాశంపాత్ర ఉంది.స్వాతంత్ర్య పోరాట కాలంలో,ఉద్యమానికి ఊపిరిలూదడానికై 'స్వరాజ్' దినపత్రికను స్థాపించారు.తెలుగు,తమిళ,ఇంగ్లిష్ మూడు భాషల్లో ఆ పత్రిక వచ్చేది.ఆ పత్రికల కోసం ప్రజలు ఎగబడేవారు.పాత్రికేయ రంగంలో, తదనంతర కాలంలో సుప్రసిద్ధులైన ఖాసా సుబ్బారావు,నార్ల వెంకటేశ్వరరావు మొదలైన వారు 'స్వరాజ్' పత్రికలోనే తమ నైపుణ్యానికి సానబట్టుకున్నారు.అటువంటి ఎందరో పాత్రికేయ ప్రకాశకులకు వేదిక కల్పించిన మహనీయుడు టంగుటూరి.ఆ పత్రికల నిర్వహణ కోసం ఎంత కష్టపడ్డారో చెప్పలేం!సుప్రసిద్ధ జంటకవులు కొప్పరపు సోదరకవులకు – ప్రకాశంపంతులుకు ఎంతో అనుబంధం ఉండేది.ప్రకాశంపంతులుపై ఉండే అవ్యాజమైన ప్రేమ,గౌరవాలకు సూచికగా కొప్పరపు కవుల మనుమడికి–ప్రకాశంగారి పేరు పెట్టుకున్నారు.టంగుటూరివారికి కాసు బ్రహ్మానందరెడ్డిప్రియశిష్యుడు.ఆ స్మృతిగా,గుంటూరు జిల్లా నరసరావుపేటలో తాము నివసించే ప్రాంతానికి 'ప్రకాశం నగర్ 'అని బ్రహ్మానందరెడ్డి పేరు పెట్టారు.దానినే ప్రస్తుతం 'ప్రకాష్ నగర్' అంటున్నారు.ఒంగోలు జిల్లాకు 'ప్రకాశం' పేరు పెట్టారన్న విషయం తెలిసిందే.ఆయన చేసిన సేవలు,త్యాగాల స్మృతికి మన ప్రభుత్వాలు ప్రతిస్పందిస్తున్న తీరు చాలా తక్కువేనని చెప్పాలి.ఎన్నో ముఖ్యమైన కేంద్రాలకు ప్రకాశం పేరు పెట్టవచ్చు. అడుగడుగునా ఆయన విగ్రహాలు పెట్టినా మనం చూపించే కృతజ్ఞతలు తక్కువే.ఆయన ఆత్మకథ 'నా జీవిత యాత్ర', ఆయనపై వచ్చిన జీవిత చరిత్రలు చదివితే ఒళ్ళు గగుర్పొడుస్తుంది,కన్నీళ్లతో హృదయం తడిసిపోతుంది.అంతటి మహనీయుడిని ఆ స్థాయిలో గుర్తుపెట్టుకోక పోవడం చాలా బాధాకరం.అధికారంలో ఎవరున్నా, ప్రభుత్వాలన్నీ ఆయనను విస్మరించాయన్నది చేదునిజం.ప్రభుత్వాలు,పాలకులు మరచినా, టంగుటూరి ప్రకాశంపంతులు ప్రజానాయకుడిగా ప్రజాహృదయ క్షేత్రంలో నిత్యం వెలుగుతూనే ఉంటారు.'ఆంధ్రకేసరి' బిరుదు కూడా ప్రజలు ఇచ్చిందే.నేడు ఈ మాననీయుని వర్ధంతి.ప్రజల గుండెల్లో ఇటువంటి మహనీయులు నిండుగా వెలుగుతూ ఉండాలి.

# ఆంధ్రులకు గర్వకారణం..

# 'ఆంధ్రకేసరి' ప్రకాశం



టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండో యేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడప వలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890 లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు.అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకసారి ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్క చేయని ఆంధ్ర నాయకులలో మొదటి వారు ప్రకాశం.1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చారు. ఆయన సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారం లోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రి వర్గంలో ఆయన రెవిన్యూ మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు.సామాన్య ప్రజల సంక్షేమార్ధమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులు అయినారు. మొదటి వార్షికోత్సవ సమ యంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంక టేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమ దశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవ భృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి ఆయనది. ఆంధ్రజాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలు గు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నె ల 20వ తేదీన దివంగతు లయ్యారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# వికసిత్ భారత్ లక్ష్యంగా నవభారతాన్ని నిర్మిద్దాం

బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుండి స్వేచ్ఛ స్వాతంత్రాలు పొందిన భారత్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని భారత జాతి అత్యంత ఉత్సాహంతో జరుపుకుంది. మాతృభూమి స్వేచ్ఛ కోసం ప్రజల ప్రగతి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులకు ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులర్పిస్తూ స్వతంత్ర భారత్ ప్రస్థానాన్ని ఒక సారి పునఃపరిశీలించుకోవాల్సి వుంది. తెల్ల దొరలను తరిమికొట్టి నల్ల దొరలకు రాజ్యాధికారాన్ని అప్పగించిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు భారత దేశ స్వా తంత్ర సమరయోధుల కలలను సాకారం చేయడంలో విఫలమైనాయి.స్వదేశీ పాలన సమస్యలు విదేశీ పాలన అంతరించి స్వదేశీ పాలన ప్రారంభమైంది. 78 సంవత్సరాల స్వతంత్ర భారత్ ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో వెనకబడిపోయింది. కేంద్ర ప్రభుత్వం అవలంబించిన ప్రణాళికా విధానం 'ఆర్థిక విధానం' వ్యవసాయ విధానం ' పారిశ్రామిక విధానం' సేవా రంగంలో జరిగిన గణనీయ ప్రగతి దేశంలో దారిద్రం' ఆకలి అవిద్య' అనారోగ్యం 'ఆదాయ అసమానతలు 'సామాజిక అసమానతలు' స్త్రీ' పురుష అసమానతలు' లైంగిక వేధింపులు' లింగ సమానత్వం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన' ఉమెన్ ట్రాఫికింగ్' మానవ అక్రమ రవాణా మహిళలపై అత్యాచారాలను అరికట్టడం దోపిడీలు దొంగతనాలను అడ్డుకోవడంలో విఫలం కావడం వల్ల ప్రజల ప్రాణాలకు భద్రత కరువై మానవ హక్కులకు రక్షణ కరువైంది. కుల'మత 'వివక్ష 'ఆదాయ అసమానతలు ' ప్రాంతీయ అసమానతలు' తాగునీటి సమస్య' నదీ జలాల పంపకం' నదుల అనుసంధానం' హత్యలు 'ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్న ఆశలు ఆశయాలు కాగితాలకే పరిమితమైనాయి.నవ్య భవ్య సౌభాగ్య భారతాన్ని నిర్మిస్తామనే ఆశయాలతో స్వాతంత్ర పోరాటంలోకి పిల్లలు యువకులు మహిళలు వృద్ధులు ఉత్సాహంతో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. ప్రాణాలను త్యాగం చేశారు .స్వాతంత్రం తీసుకొచ్చారు. స్వాతంత్రానంతరం భారతదేశ పరిస్థితిని పరిశీలిస్తే స్వాతంత్ర సమరయోధుల ఆశలకు ' ఆశయాలకు నీళ్లు వదిలి నీతి నిజాయితీని నిలువునా పాతరేశారు. నిరంకుశ' నేరమయ' అరాచక 'రాజకీయ శక్తుల విజృంభణతో రాజకీయ కాలుష్యం పెరిగింది.పాలనలో పారదర్శకత లోపించి అవినీతి వ్యవస్థాగతమైంది.భారత రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయం'ఆర్థిక న్యాయం' పంపిణీ న్యాయం ఎండమావిగా మారటం శోచనీయం.రాజ్యాంగ ఆశయాలు' లక్ష్యాలు కాగితాలకే పరిమితమైనాయిప్రభుత్వాల పనితీరు పరిశీలిస్తే ప్రజలందరికి సామాజిక న్యాయం 'ఆర్థిక న్యాయం' రాజకీయ న్యాయం కల్పించడంలో కేంద్రలో అధికారంలో ఉన్నపార్టీలు/ ప్రభుత్వాలు విఫలమైనాయి. ప్రజలకు భావ ప్రకటన స్వేచ్ఛ తాము నమ్మిన విశ్వాసాల్లో స్వేచ్ఛ ప్రభుత్వం అన్ని రంగాలలో అందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ వ్యక్తుల గౌరవాన్ని జాతీయ సమైక్యతను పెంపొందించాలని రాజ్యాంగం పీఠిక లో పేర్కొన్న అంశాలు ఆదేశిక సూత్రాల అమలు రాజ్యాంగంలో పేర్కొన్న ఆశయాలు ఆదర్శాలు నినాదాలుగానే మిగిలిపోయి కాగితాలకే పరిమితమితం కావటం వల్ల భారతదేశంలో ప్రజలకు ప్రగతి ఎండమావిగా మారింది. ప్రభుత్వ దంధ్వవైఖరి బి సామాజిక ఆర్థిక వేత్తల ఆందోళన5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించబోతుందన్న ప్రభుత్వహోరు ప్రకటనల మధ్య దారిద్ర్యం ఆకలి' అల్ప పౌష్టికాహారం 'పర్యావరణ రక్షణ 'వాతావరణ కాలుష్యం ప్రకృతి 'వైపరీత్యాలు మొన్నగు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పౌష్టికాహార లోపంతో దేశవ్యాప్తంగా రోజుకు 4500 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. 144 కోట్లకు పైబడిన భారతదేశ జనాభాలో ఒక వైపు 81 కోట్ల మందికి ప్రభుత్వం ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తూ మరోవైపు దేశంలో పేదరికం తగ్గిందని చెప్పడం ఎంతవరకు సమంజసమని సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పేదరికం తగ్గితే ప్రభుత్వం ఆహార ధాన్యాలను ఉచితంగా పంపిణీ చేయకూడదు. ప్రభుత్వం దంధ్వ వైఖరి విడనాడాలి. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ప్రజలకు ఉపాది ఉద్యోగావకాశాలు కల్పించాలి.జాతీయ 'ఉత్పత్తి ఉత్పాదకత 'ఆదాయ సృష్టి పెంచాలి. శ్రామికుల్లో ఉపాంత ఉత్పాదక సామర్థ్యం పెంపొందించే కార్యాచరణ ప్రణాళికలను సకాలంలో సమర్థవంతంగా పకడ్బందీగా అమలు చేయాలి .వరల్డ్ ఇనిక్వాలిటీ ల్యాబ్ పరిశోధనలు 1922 2023ఇటీవల కాలంలో వరల్డ్ ఇనిక్వాలిటీ ల్యాబ్ కు చెందిన పరిశోధకులు 1922బి 2023 మధ్యకాలంలో భారత దేశ ఆర్థికాభివృద్ధిని లోతుగా అధ్యయనం చేశారు. వీరి అధ్యయనంలో కనువిప్పు కలిగించే అంశాలు చోటు చేసుకున్నాయి. బ్రిటిష్ వాళ్ళ పాలన కంటే స్వదేశీయుల పాలనలో సమకాలీన భారతదేశ ప్రభుత్వాల పాలనలోనే ప్రజల మధ్య ఆదాయ సమానతలు బాగా పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది .జనాభాలో 1 శాతం ఉన్న శ్రీమంతుల దగ్గర దేశ సంపదలో 40 శాతానికి పైగా సంపద ఉందని తేల్చారు. ఆర్థిక శక్తి కేంద్రీకరణఆర్థిక శక్తి కేంద్రీకరణ కార్పొరేట్ రంగాల కబంధహస్తాలలో చిక్కుకుపోయిందని పలు ఆర్థిక అధ్యయన సర్వేలలో తేలింది . సమ్మిళితప్రగతి లి కేంద్ర' రాష్ట్ర 'ప్రభుత్వాలు అమలు చేసిన పలు ఆర్థిక విధానాలు ప్రణాళికల ?వల్ల సమ్మిళిత వృద్ధి 'స్వావలంబన అనేది కాగితాలకే పరిమితమైంది. సమ్మిళిత వృద్ధికిచోటు లేని సమాజంలో ప్రజల స్వేచ్ఛకు రక్షణ వుండదు . ప్రజల హక్కులు రక్షించబడవు. సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. పీరియాడిక్ లేవల్ పవర్ సర్వేలిభారత దేశంలోజాతీయస్థాయిలో సగటున 12 శాతం చిన్నారులు బడి చదువులకు మధ్యనే దూరం అవుతున్నారని పిరియాడిక్ లెవెల్ పవర్ సర్వే అధ్యయనంలో సర్వేలో తేలింది . బడిని మానేశే పిల్లల సంఖ్య పెరగడం వల్ల వ్యవసాయ రంగంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్యపెరిగి శ్రమ దోడికి లైంగిక దోపిడీకి గురవుతున్నారని వైద్య ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం ఈ సంవత్సరం మొదటి మూడు నెలల కాలంలో యువతలో నిరుద్యోగిత రేటు 17 శాతానికి చేరిందని తేలింది. దేశంలో 'ఏ 'పీ తెలంగాణతో పాటు 11 రాష్ట్రాల్లో నిరుద్యోగిత రేటు 20 శాతం వరకు పైకి ఎగబాకింది. నైపుణ్యాలు పెంచని చదువులు నైపుణ్యాలు పెంచని చదువులు. ఉపాధి దోహక కోర్సులను భోదించని కాలం చెల్లిన విద్యా ప్రణాళికలు నైపుణ్యాభివృద్ధిని యువత ఒంట పట్టించని డొల్ల కోర్సులతో యువత శక్తి సామర్థ్యాలు నిర్వీర్య అవుతున్నాయి. మద్యం' మాదక ద్రవ్యాలు డ్రగ్స్ 'మత్తులో బియువత నిరాశ నిస్పృహల్లో కొట్టుకుపోయిన యువత మద్యం 'మాదకద్రవ్యాలు ' డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారు. మద్యం' మాదకద్రవ్యాలు' డ్రగ్స్ పల్లెల్లో పట్టణాల్లో విచ్చలవిడిగా లభిస్తున్నాయి. సమాజంలో తాగునీటి కొరత ఉంది. కానీ మద్యం 'మాదకద్రవ్యాలు' డ్రగ్స్ కొరత లేకపోవడం శోచనీయం. ప్రభుత్వాలు రాబడి పెంచు కోవడానికి అవలంబిస్తున్న లోపభూయిష్టమైన ఎక్సైజ్ విధానాలు నవ తరాన్ని డ్రగ్స్ కు అలువాటు పడే వాతావరణాన్ని కల్పిస్తు న్నాయి. నైపుణ్యంలేని నవతరం దారితప్పి హింసాత్మక మార్గాల్లో పయనిస్తున్నారు . యువతలో హింసోన్మాదం 'నేర ప్రవృత్తి పెరిగి శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతుంది.అందరికీ ఉచిత విద్య' వైద్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేసి వైద్యులను నియామకం చేసి అందరికీ ఉచిత వైద్యం అందించాలి. పేదల ప్రాణాలకు భద్రత రక్షణ కల్పించాలి. నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ వైద్య రంగం వెనుకబడిపోవడంవల్ల పేదల కుటుంబాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయి మానవ వనరుల కొరత ఏర్పడుతుంది. భారతదేశం ప్రగతి పథంలో పురోగమించాలంటే ప్రజలకు నాణ్యమైన జీవితాలను అందించాలి. దేశంలో విద్య వైద్యం 'రవాణా' విద్యుత్తు రైల్వేస్ 'రోడ్వేస్ 'మౌలిక సదుపాయాలను మెరుగుపరచి సమ్మిళిత స్వయం సమృద్ధ 'అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలి. పేదరికం 'నిరుద్యోగ సమస్యలను అరికట్టాలి. ఉపాధి కల్పన ఆదాయ సృష్టి ఉత్పాదకతను ఆర్థిక వ్యవస్థలో పెం చాలి. దిగుమతి ప్రత్యామ్నాయ ఆ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి యువ తను మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటానికి శిక్షణ' పరిశోధన 'విస్తరణ కార్యక్రమాలకు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించాలి. ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి దేశంలో వ్యవసాయ రంగంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు 'సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పంటలకు గిట్టుబాటు ధర రైతులే తమ ఉత్పత్తులకు తామే ధరలు నిర్ణయించాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. గ్రామీణుల వలసను నియంత్రిం చాలి వ్యవసాయ రంగం వైపు యువతను ఆకర్షించాలి. యు వతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలకు రూపకల్పన చేసి గ్రామాల నుండి వ్యవసాయ రంగం నుండి వలస వస్తున్న శ్రామికులను నియంత్రించాలి. పల్లెల నుండి పట్టణాలకు వచ్చే శ్రామిక వలసలు అడ్డుకోవాలి.వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా తీర్చిదిద్దాలి. ఆదివాసీలఆర్థికస్థితిగతులను మెరుగుపరచాలి కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యాలి. ఆదివాసీల సంస్కృతిని రక్షించాలిఆదివాసీల సంస్కృతి నాగరికత 'బాషా' ఆచార వ్యవహారాలు 'సంప్రదాయాలు పరిరక్షించే చర్యలు చేపట్టాలి.ఆదివాసీలకు కనీస వసతులు కల్పించాలి. ఆదివాసులకు భూములపై హక్కులు కనిపిం చాలి.స్త్రీలపై' పిల్లలపై జరిగే అత్యాచారాల అరికట్టాలి స్త్రీలపై 'చిన్న పిల్లల పై జరుగుతున్న నేరాలు అత్యాచారాలు అరికట్టాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన నూతన న్యాయ చట్టాల మీద అవగాహన న్యాయ చైతన్య సదస్సులు పౌరసమాజం తో కలిసి ప్రభుత్వం న్యాయ శాఖ కోర్టులు ఉచిత న్యాయం అందించాలి.ప్రత్యా మ్నాయ ఉచిత న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.బాధితులకు సత్వర న్యాయం సిద్ధించే ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రజాస్వామ్య రక్షణకు ప్రాణపథమైన భావ ప్రకటన స్వేచ్ఛను రక్షించాలి. స్వాతంత్ర్య అబివృద్ధి ఫలితాలు అందరికి సమానంగా అందిననాడే జాతి నిర్మాతలు ఆశించిన స్వేచ్ఛా భారత నిర్మాణం సహకారమైన నాడే జనం బతుకుల్లో వెలుగులు నిండుతాయి. అమరుల ఆశ యాల సాధనకు పునరంకితమై వికసిత భారత్ లక్ష్యంగా మెరుగైన పాలనతో ప్రభుత్వం నవభారత్ నిర్మాణం దిశగా అభివృద్ధి వ్యూహాలు అమలు చేస్తుందని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**

# పూజా విధానంతోనూ యోగ

పూజ అనేది కూడా ఒక యోగ పక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే పక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ పక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలో మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాద్యత కూడా పెద్దవారిపై ఉంది..

# ఈ నెల 23 నుంచి
# ఇసుక బుకింగ్‌కు ప్రత్యేక కేంద్రాలు

- ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బుకింగ్ చేసుకోవచ్చు
- స్టాక్ పాయింట్ల వద్ద బుకింగ్‌కు అవకాశం లేదు
- ఇన్‌వాయిస్ లేని వాహనాలకు స్టాక్ పాయింట్ల వద్దకు అనుమతి లేదు
- 1800-599-4599, 1800-425-6029 టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా ఫిర్యాదు చేయొచ్చు
- అక్రమంగా నిల్వ ఉంచినా, రవాణా చేసినా చట్టపర చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) ;** త్వరలో కొత్త ఇసుక విధానం రానుందని ఈలోగా ప్రస్తుత ఉచిత ఇసుక విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలుచేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని.. ఈ నెల 23వ తేదీ శుక్రవారం నుంచి స్టాక్ పాయింట్ల వద్ద బుకింగ్‌కు వీలుండదని, ప్రత్యేకంగా ఇసుక బుకింగ్‌కు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన వెల్లడించారు.ఉచిత ఇసుక విధానం నూతన మార్గదర్శకాలపై కలెక్టర్ సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీసీపీ కేఎం మహేశ్వరరాజు, ఏసీపీ డా. రవికిరణ్‌తో కలిసి గురువారం కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఇసుక బుకింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. కీసర స్టాక్ పాయింట్ (కంచికచర్ల మండలం)కు కంచికచర్ల-3 గ్రామ సచివాలయంలోనూ, మొగులూరు స్టాక్ పాయింట్ (కంచికచర్ల మండలం)కు చెవిటికల్లు గ్రామ సచివాలయంలోనూ, అనుమంచిపల్లి స్టాక్‌పాయింట్ (జగ్గయ్యపేట మండలం)కు షేర్‌మొహమ్మద్‌పేట పంచాయతీ కార్యాలయంలో, పోలంపల్లి స్టాక్ పాయింట్ (వత్సవాయి మండలం)కు పోలంపల్లి గ్రామ సచివాలయంలోనూ ఇసుక బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్ శాఖల అధికారులు ఇప్పటివరకు చోటుచేసుకున్న పరిణామాలను విశ్లేషించి, ఈ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. జిల్లాలో జులైలో ఎనిమిది స్టాక్‌పాయింట్లతో ఉచిత ఇసుక విధానం ప్రారంభంకాగా.. ప్రస్తుతం నాలుగు స్టాక్ పాయింట్లలో ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. ఈ బుకింగ్ కేంద్రాలు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తాయన్నారు. AP.Mines.Gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ అయిన వాహనాలకు మాత్రమే బుకింగ్ చేయడం జరుగుతుందని, అదే విధంగా ఇన్‌వాయిస్ లేని వాహనాలను స్టాక్‌పాయింట్ల వద్దకు అనుమతించడం జరగదన్నారు. బుకింగ్ సమయంలోనే స్లాట్ కేటాయించడం జరుగుతుందని.. ఆ వ్యవధిలోనే స్టాక్ పాయింట్‌కు వాహనాలు వెళ్లాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) నిర్ధారించిన రవాణా ఛార్జీలను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను, హ్యాడ్లింగ్ ఛార్జీలను బుకింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని.. ఒక వినియోగదారునికి రోజుకు 20 మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే అందించడం జరుగుతుందన్నారు. కార్యకలాపాలు సజావుగా సాగేందుకు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

**నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్:**

ఉచిత ఇసుక విధానం అమలు పర్యవేక్షణకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ సృజన తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు చేయాల్సి వస్తే 1800-599-4599 (రాష్ట్ర), 1800-425-6029 (జిల్లా) టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు. dmgontr-sandcomplaints@yahoo.com మెయిల్‌కు కూడా ఫిర్యాదులు పంపొచ్చన్నారు. ఈ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేందుకు ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సృజన తెలిపారు.

**పకడ్బందీగా చెక్‌పోస్టులు: డీసీపీ మహేశ్వరరాజు**

డీసీపీ (రూరల్) కేఎం మహేశ్వరరాజు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం పటిష్ట అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందని.. అదనపు చెక్‌పోస్టులతో నిఘాను పెంచామని తెలిపారు. అక్రమం గా ఇసుక తవ్వకాలు, రవాణా జరిపినా, నిల్వ ఉంచినా చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 22 కేసులు నమోదు చేశామని, అదే విధంగా 28 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, మీడియా సహకారంతో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో ఏసీపీ డా.రవికిరణ్ పాల్గొన్నారు.

# ఈ ఏడాది 7 లక్షల ఇళ్ళు నిర్మించాలన్నది లక్ష్యం

- రానున్న వంద రోజుల్లో 1.55 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు చర్యలు
- 2029 నాటికీ ఇళ్లులేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మిస్తాం
- కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి





**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) ;** పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం కారణంగా సుమారు 4 వేల 500 కోట్ల రూపాయల నిధులు ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందన్నారు. పేదవాని సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఈ ఏడాది ఏడు లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్, ఈలప్రోలు వద్ద నిర్మిస్తున్న పక్కా గృహాలు లేఅవుట్, జి కొండూరు లేఅవుట్ మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్ లను గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ జైన్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ 2016 నుండి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదవానికి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహాలను నిర్మించుకోవడంలో లబ్ధిదారులుకు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిన కారణంగా కేవలం 6.8 లక్షల ఇళ్ళను మాత్రమే నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికీ పూర్తి చేయాలన్నా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. పేదలకు అవసరమైన సహాయ సహకారం అందించి నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు.పట్టాణ ప్రాంతాలలో అమృత్ నిధులు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ జలజీవన్ మిషన్ నిధుల ద్వారా మౌలిక వసతులను కల్పించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని ఇళ్లులేని అర్హులైన సుమారు 11 లక్షల మంది పేదలకు ఇళ్లను నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పేదలకు మంజూరు చేసిన గృహాలను రానున్న మార్చి నాటికీ పూర్తి చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడులయ్యే అవకాశం ఉండదని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. తాపీ మేస్త్రీలు మాటలకు లోనై అనవసరపు ఖర్చులను తగ్గించుకొని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల మంజూరులో అర్హత లేనివారికి ఇళ్ల మంజూరు చేసినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిపై పూర్తి విచారణ చేసి అనర్హులుగా గుర్తిస్తే కేటాయింపులో రద్దు చేస్తామని మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం, ఈలప్రోలు కాలనీలలో ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ ని నింపుకునేందుకు స్థానిక శాసనసభ్యులు సహకారంతో విటిపిఎస్ ఫ్లైయాష్ ను లబ్దిదారులకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలలో రోడ్ల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేయనున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష ప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గాజులపేటలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలప్రోలు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు జి కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన గృహాలలో ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాల నిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. కాలనీలలో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు కాలనీ గృహ నిర్మాణ పరిశీలనలో మంత్రి వెంట గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ జైన్, చీఫ్ ఇంజినీర్ జీవి ప్రసాద్, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రజిని కుమారి, డీఈ శ్రీనివాసరావు, ఏఈ సిహెచ్ నాగరాజు, కొండపల్లి మున్సిపల్ కమీషనర్ రమ్య కీర్తన, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, స్థానిక నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజా, చెన్నుబోయిన చిట్టిబాబు, సిహెచ్ శ్రీనివాసరావు, డి. విజయలక్ష్మి, అక్కల గాంధీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశాలు



**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) ;** జిల్లా పరిధిలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి జాతీయ రహదారులు, రైల్వేలకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్-165 జీ- గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్, ఎన్‌హెచ్ఏఐ-216హెచ్ (పెడన-విసన్నపేట), ఎన్‌హెచ్-16 (బెంజ్ సర్కిల్ సర్వీస్ రోడ్డు), ఎన్‌హెచ్-65 (నందిగామ-కంచికచర్ల బైపాస్), ఎన్‌హెచ్-221 (విజయవాడ-భద్రాచలం), ఎన్‌హెచ్-65 (విజయవాడ-హైదరాబాద్ సెక్షన్)లకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియపై చర్చించారు. భూ సేకరణ విస్తీర్ణం, అవార్డు పాస్ వివరాలతో పాటు ప్రస్తుతం ప్రక్రియ ఏ దశలో ఉందనే వివరాలను పరిశీలించారు. ప్రక్రియ ఎంతమేర పూర్తయింది? మిగిలిన ప్రక్రియను పూర్తిచేసేందుకు ఏవైనా సమస్యలున్నాయా? వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై ఆయా ప్రాంతాల ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో చర్చించారు. నిర్దేశ గడువులోగా భూ సేకరణ ప్రక్రియను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రైల్వేలో బీజీ లైన్లు, ఆర్‌వోబీలు, డబ్లింగ్ పనులు తదితరాలకు సంబంధించి భూసేకరణకు ఇప్పటివరకు వచ్చిన అభ్యర్థనలు, రావాల్సిన వాటిపైనా సమావేశంలో చర్చించారు. అభ్యర్థనలను అనుసరించి సేకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ, రైల్వే అధికారులు, సంబంధిత తహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

# తల్లి కోసం మొక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

- ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో మొక్కను నాటి పర్యావరణను పరిరక్షిద్దాం
- జిల్లా కలెక్టర్ డా.జి. సృజన





**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) ;** మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఏకైక మార్గమని తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి స్ఫూర్తిగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహదపడిన వారమవుతామని జిల్లా కలక్టర్ డా.జి. సృజన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ జి. సృజన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మొక్కలను నాటారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా అనేక సమస్యలను ఎదురుకోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా తుఫాన్, ఉప్పెన, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు జీవన విధానంలో వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షణ వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. 2025 మార్చి నాటికీ దేశ వ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటలనే లక్ష్యంతో దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిపై ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి గుర్తుగా ఒక మొక్కను నాటడం ద్వారా తల్లిని గౌరవించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు చెరువు గట్లు కాలవ గట్లు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కొబ్బరి, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, నేరేడు వంటి ఫల మొక్కలతో పాటు మల్లె, గులాబి, మందారం తదితర పూల మొక్కలను నాటి విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచ్ బి. కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్లాంట్ మేనేజర్ కె. ఉషా, ఏపీవో ఎం. ప్రమీల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 25 నుంచి జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ.. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి
# 9 గంటల వరకు, తప్పక చూడండి!




**అమరావతి, 22 ఆగస్ట్ (ఆంధ్రపత్రిక) ;** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్‌ప్రైజ్‌తో వస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్ ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్ట్ 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరేళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోంది జీ తెలుగు. థియేటర్స్ లో విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఆకట్టుకునే కథ, కథనం, అద్భుతమైన తారాగణంతో బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్‌స్టాప్ సీరియల్స్‌తో పాటు సరికొత్త సినిమాలను ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## తూర్పుగోదావరిలో స్థానిక ఎంఎస్ఎంఈలకు

# దారిచూపుతున్న జస్ట్‌డయల్

**తూర్పుగోదావరి, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద మరియు అత్యధిక జనాభాకలిగిన జిల్లా అయిన తూర్పు గోదావరి ఆర్థికాభివృద్ధికి, సాంస్కృతిక సంపదకు ప్రతీకగా నిలుస్తోంది. రాష్ట్రంలో అత్యంత ధనిక జిల్లాగా పేరుగాంచిన తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్యొక్క విభిన్న వారసత్వాన్ని ప్రదర్శిస్తూ సాంస్కృతిక మరియు పర్యాటక కేంద్రంగావెలుగొందుతుంది.
వ్యవసాయం మరియు దాని అనుబంధకార్యకలాపాలు జిల్లా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయి, రాజమహేంద్రవరం ఒక ప్రధాన వ్యాపార కేంద్రంగామరియు కాకినాడ పారిశ్రామిక జోన్‌గా ఉద్భవించింది. జిల్లా యొక్క గొప్ప ఆగ్రోబేస్, విస్తారమైన తీరప్రాంతం మరియు అభివృద్ధిచెందుతున్న కళలు మరియు చేతిపనుల పరిశ్రమ అనేక ఎంఎస్ఎంఈల అభివృద్ధిని సులభతరంచేశాయి. సుమారు 60,000 ఉద్యం - నమోదితఎంఎస్ఎంఈలతో, తూర్పు గోదావరి ఆంధ్రప్రదేశ్ యొక్కవ్యవస్థాపక స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తుంది.
ఈ శక్తివంతమైన ఆర్థిక దృశ్యం మధ్య, జస్ట్‌డయల్ ఎంఎస్ఎంఈలకు కీలకమైన భాగస్వామిగాఉద్భవించింది, కొత్త శిఖరాలను చేరుకోవడానికి వారికిశక్తినిస్తుంది. సమగ్ర డిజిటల్ మార్కెటింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా, తూర్పు గోదావరిలోని స్థానిక వ్యాపారాలు వారిదృశ్యమానతను మెరుగుపరచడానికి, సంభావ్య కస్టమర్‌లతోకనెక్ట్ అవ్వడానికి మరియు స్థిరమైన వృద్ధిని సాధించడానికి జస్ట్ డయల్ సహాయంచేస్తోంది. హార్వెస్ట్ మూన్ మల్టీ ఎనర్జీఇంజినీరింగ్ టెక్నాలజీస్ యజమాని సురేష్, తన అనుభవాన్ని పంచుకుంటూ, "వాణిజ్య శీతలీకరణఉత్పత్తులతో కూడిన నా వ్యాపారం 2014లోప్రారంభించబడింది. తొలుత నేను చాలాకష్టపడ్డాను, కానీ 2016లో జస్ట్‌డయల్‌తో భాగస్వామ్యం చేసుకున్నప్పటి నుండి నా వ్యాపారం ఏడాదికి 20% నుంచి 30% వృద్ధి నమోదు చేసింది. జస్ట్‌డయల్‌ఊహించనిఫలితాలను అందిస్తోంది మరియు నా వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. నేనుజస్ట్‌డయల్ సేవలను ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తున్నాను.."అని అన్నారు. గోదావరి ఆటో పవర్ సిస్టమ్స్ యజమానిసిహెచ్ వెంకట రమణ కోసం, జస్ట్ డయల్ గేమ్ ఛేంజర్‌గా మారింది. "నేను 1997 నుండి కిర్లోస్కర్ పవర్ జనరేటర్లకు అధీకృత డీలర్‌గా ఉన్నాను మరియు జస్ట్‌డయల్‌తోనా ప్రయాణం జూన్ 2013లో ప్రారంభమైంది. జస్ట్‌డయల్ మద్దతుతో, కఠినమైన మార్కెట్ పోటీ ఉన్నప్పటికీ నావ్యాపారం ఏటా 30% నుండి 40% వరకు పెరిగింది. మేము ప్రతిరోజూ ఐదు నుండి ఆరుఆన్‌లైన్ విచారణలను స్వీకరిస్తాము. కస్టమర్‌లతో నేరుగా మాట్లాడటం లో మరియు మావ్యాపారాన్ని నవీకరించడంలో జస్ట్‌డయల్ గొప్పగా సహాయపడింది "అని ఆయన వెల్లడించారు. ఎంక్వైరీలను వ్యాపారాలు సమర్ధవంతంగా నిర్వహించగలవని మరియు పోటీ మార్కెట్‌లో కూడా సంభావ్య కస్టమర్‌లతోకనెక్ట్ అయి ఉండవచ్చని జస్ట్‌డయల్ నిర్ధారిస్తుంది, తద్వారా స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుంది. కాకినాడలోని రాయల్ డయాగ్నోస్టిక్సెంటర్ యజమాని మహ్మద్ రజా అజరుల్లా అనుభవంలో కూడా జస్ట్‌డయల్ యొక్క వ్యాపారవృద్ధిని నడిపించే సామర్థ్యం స్పష్టంగా కనిపిస్తుంది. అతను మాట్లాడుతూ , "మేము 2018లో జస్ట్‌డయల్ తో భాగస్వామ్యం చేసుకున్నాము. కేవలం ఒక సంవత్సరం తర్వాత, మేము టాప్ ఫైవ్ ప్యాకేజీలలో ఒకదానికి అప్‌గ్రేడ్చేసాము. అధిక పోటీ ఉన్నప్పటికీ, మా లీడ్‌లుపెరిగాయి. మా వ్యాపారం 20% నుండి 30% వరకు పెరిగింది. జస్ట్‌డయల్ ఎల్లప్పుడూసహాయకారిగా ఉంటుంది. వారి మద్దతుకు నేను కృతజ్ఞుడను" అని అన్నారు. తమ అగ్రశ్రేణిప్యాకేజీలతో, జస్ట్‌డయల్ వ్యాపారాలు తమ మార్కెట్‌ఉనికిని పెంచుకోవడానికి వీలు కల్పిస్తుంది, పోటీ రంగాలలో కూడా వారు ప్రత్యేకంగా నిలిచేలా మరియు స్థిరమైన క్లయింట్‌లనుఆకర్షిస్తుంది.

## క్రెడిట్ ఫస్ట్ యూపీఐ యాప్‌ను ప్రారంభించిన

# సూపర్ డాట్ మనీ

**విశాఖపట్నం 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** క్రెడిట్ ఫస్ట్ యూపీఐ యాప్‌ను సూపర్ డాట్ మనీ ప్రారంభించింది. బీటా దశలో 10 సూపర్.మనీ, క్రెడిట్-ఫస్ట్ యూపీఐ సర్వీస్ ప్లాట్‌ఫారమ్, విజయవంతమైన బీటా దశ తర్వాత ఈరోజు అధికారికంగా తన యాప్‌ను ప్రారంభించిందని ఆ సంస్థ ప్రతినిధి ప్రకాష్ సికారియా చెప్పారు. బీటా దశలో, యాప్ దాదాపు ఒక మిలియన్ డౌన్‌లోడ్‌లను చూసింది, 10 మిలియన్లకు పైగా లావాదేవీలను నడిపింది, యాప్ యొక్క గణనీయమైన స్వీకరణను ప్రదర్శిస్తుందన్నారు. **సూపర్ డాట్ మనీ** కూడా యూపీఐ సొల్యూషన్‌పై క్రెడిట్ యొక్క మొదటి రకమైన పరీక్షను పూర్తి చేసిందన్నారు. దాని కోసం వెయిట్‌లిస్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిందని, సూపర్.మనీ యొక్క మొదటి పరిష్కారం రూపే క్రెడిట్ కార్డ్, ఇది యూపీఐ పట్టాలపై వడ్డీని కలిగి ఉండే వాలెట్ లాగా పనిచేస్తుందన్నారు. ఇది గ్లోబల్ ఫస్ట్ అని చెప్పబడుతుందని, సూపర్ డాట్ మనీ రోజువారీ లావాదేవీల కోసం రివార్డ్‌లు - క్రెడిట్ అనుభవాలను మెరుగుపరచడానికి బలమైన దృష్టితో యూపీఐ ఆఫర్‌లను ప్రారంభించిందన్నారు. యాప్ ప్రతి వ్యాపారి లావాదేవీపై 5 శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను అంది స్తుంది. ఫ్లిప్‌కార్ట్ మరియు మైంత్రాతో సహా భాగస్వామి వ్యాపారుల నుండి ప్రత్యేక ఆఫర్‌లను అందిస్తుందన్నారు. సూపర్ డాట్ మనీ తన సూపర్‌నేమ్‌డ్రాప్, రాఫిల్ మరియు మీమ్-మనీ వంటి వినూత్న రివార్డ్ ప్రోగ్రామ్‌లతో చెల్లింపులను సామాజిక మరియు ఆకర్షణీయమైన అనుభవంగా మారుస్తోందని చెప్పారు.

## రేపు దావోజీ పాలెంలో ఉచిత వైద్య శిబిరం



**పెడన 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** ఈనెల 24వ తేదీన కృష్ణాజిల్లా పెడన మండలం దావోజి పాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ రైతు దివంగత మాజీ శాసనసభ్యులు కాగిత వెంకటరావుస్నేహితుడు కొమ్మా స్వాములు ధనలక్ష్మి ప్రధమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు వారి స్మారకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రధానంగా దంత వైద్యం తో పాటు సాధారణ రుగ్మతలకు కూడా ఈ శిబిరం లో పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందించనున్నారు. మచిలీపట్నంలోని నక్షత్ర దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ బాల సాయి తేజ తో పాటు మరికొంతమంది వైద్యులు ఈ శిబిరంలో పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.కొమ్మ బ్రహ్మారావు కోరారు

## ప్రతి గ్రామంలో
## నాలుగు మొక్కలు నాటండి తాతయ్యా




**జగ్గయ్యపేట, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** కేంద్ర ప్రభుత్వం పొందించిన ఒక కార్యక్రమం ప్రతి ఊర్లో ఒక నాలుగు మొక్కలు వేయాలి అన్నది సారం అందులో భాగంగా షేర్మహమ్మద్ పేట గ్రామంలో మొక్కలు వేసిన ఎమ్మెల్యే ,, కార్యక్రమం పాల్గొన్న లోకల్ నాయకులు కార్యకర్తలు

## చిల్లకల్లు ఎస్ఐగా సూర్య శ్రీనివాస్




**జగ్గయ్యపేట, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** చిల్లకల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గాగా టి. సూర్య శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ కమిషనరేట్లో చిల్లకల్లు పోలీస్ స్టేషన్కు పోలీస్ అధికారుల డిమాండ్ అధికంగా ఉంటుంది. పలు గ్రామాలలో రాజకీయ పోటా పోటీ. పలు రకాల పరిశ్రమలు. జాతీయ రహదారి కలిగి ఉండటం తో ఎస్హెచ్ఓ గా వచ్చేందుకు అనేకమంది అధికారులు పోటీ పడటం తెలిసిందే. ఇదే స్టేషన్లో కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి శాఖాభరమైన చర్యలకు గురికావటం కూడా జరిగింది. పోలీస్ స్టేషన్లో కొందరు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు కూడా అధికారులకు ఇబ్బందిని కలిగిస్తుంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూర్య శ్రీనివాస్ సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందాలని ఆశిద్దాం.

## చేవేంద్రపాలెం పిహెచ్సిని తనిఖీ చేసిన

# డిఎంఅండ్‌హెచ్ఓ



**పెడన 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** కృష్ణాజిల్లా పెడన మండలం చేవేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీతాబాయి. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులకు పరిశీలించారు. అలాగే సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు.

## వేదాద్రి శ్రీ స్వామి వారి షాపులు - సైట్స్ లైసెన్సులకు

## బహిరంగ వేలము పాటలు, టెండర్లు వాయిదా



**జగ్గయ్యపేట, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమున నందు (1) కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు (2) తులసీ-పూలు అమ్ముకొను లైసెన్సులకు '2' వ సారి (3) కూల్ డ్రింక్స్, పటములు, బొమ్మలు అమ్ముకొనుటకు (4) కొబ్బరి కాయలు-కిరణా సామాగ్రి అమ్ముకొను లైసెన్సులకు '2' వ సారి రి-ఆక్షన్, (5) టెంటు హౌస్ (షామియానా) - పొంగల్ షెడ్ నడుపుకొను లైసెన్సు కు '3' వసారి రీ-ఆక్షన్ (6) తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సు కు '5' వసారి రీ-ఆక్షన్ ది.22-08-2024 గురువారం ఉదయం గం.10.00 ల నుండి దేవస్థాన కార్యాలయము నందు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త శ్రీమతి డాక్టర్ %ఞా%. ఇందిరాదత్తు గారి అధ్వర్యములో, దేవదాయ శాఖ, నందిగామ డివిజన్ తనిఖీదారు శ్రీ పి. ఫణి కుమార్ గారి పర్యవేక్షణలో 1 సం.ము కాలపరిమితికి నడుపుకొనుటకు సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు, ఇ-టెండర్లు నిర్వహించగా ధరావతు చెల్లించుటకు ఎవరు ముందుకు రాని కారణంచే సదరు లైసెన్సులకు వేలము పాటలు వాయిదా వేయడమైనదని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.

## పొలంబడి (ఉత్తమ సాగు పద్ధతులు) మరియు ఇండిగ్యాప్ సర్టిఫికేషన్"




**జగ్గయ్యపేట, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** వరి పంట సాగులో అధిక మోతాదులో పురుగుమందులు, ఎరువుల వాడకం తో నాణ్యతలేని ఉత్పత్తుల వల్ల అనారోగ్యం వంటి పరిస్థితులు ఏర్పడడం వలన పరిమిత ఖర్చుతో మేలైన వ్యవసాయ పద్ధతుల ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా ఈ సార్వా 2024లో వరి పొలంబడి (ఉత్తమ సాగు పద్ధతులు )కార్యక్రమాన్ని రైతు ఉత్పత్తి దారుల సంఘం సమన్వయంతో మండలానికి ఒకటి చొప్పున జగ్గయ్యపేట డివిజన్లో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ఈరోజు నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో వరి సాగులో ఆచరించవలసిన మెరుగైన వ్యవసాయ పద్ధతులు పై రైతులుకు అవగాహన కల్పించడం జరిగినది. అలాగే వరి పంటలో తొలి దశలో ఆశించే తెగుళ్లు మరియు పురుగుల నివారణకు ఉత్తమ యాజమాన్య పద్దతులైన విత్తన శుద్ధి మరియు వరి నారు కొనలను కత్తిరించుటపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రస్తుత పిలకల దశలో ఉన్న వరి పంటకు ఎరువుల మరియు నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సి. భవాని , వ్యవసాయ అధికారి వి.వరలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# రామ్కోలో ఉద్యోగాలంటూ టోకరా

- కర్మాగారంలో పనిచేసే ఉద్యోగే సూత్రధారి
- దాదాపు రూ. 50లక్షలకు పైగా
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన



**జగ్గయ్యపేట, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట సిమెంట్ కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని అదే కర్మాగారంలో పని చేస్తున్న 3 ఉద్యోగి నిరుద్యోగుల నుంచి రూ. 50 లక్షలకు పైగా వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు - లోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జయంతిపురం గ్రామంలోని ది రామకో సిమెంట్స్ డు (ఎంసీఎల్) కర్మాగారంలోని హెచ్ఎర్ డిపార్ట్మెం ట్లో అసిస్టెంట్ మేనేజర్గా పని చేస్తున్న జగ్గ ఆ య్యపేటకు చెందిన గూనుగుంట్ల సాంబశివరావు ద్దు 15 ఏళ్లుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో కర్మాగా రంలోని పలు విభాగాలలో ఉద్యోగాలు ఇప్పి స్తానని వత్సవాయి, జయంతిపురం, ధర్మవరప్పా డుతండ, జగ్గయ్యపేట, విజయవాడ, తెలం గాణలోని బోనకల్లు, ఖమ్మం ప్రాంతాలలోని నిరుద్యోగుల నుంచి రూ. లక్షల్లో వసూలు చేశాడు. తనకు యాజమాన్యం బాగా తెలుసని తాను ఏది చెబితే అది చేస్తారంటూ నమ్మించి వారి వద్ద నుంచి రూ. లక్షల్లో వసూలు చేశాడు. ఇటీవల డబ్బులు ఇచ్చిన వారు ఉద్యోగాలు ఏవని ఒత్తిడి చేయటంతో నకిలీ నియామక పత్రాలు కూడా అందించాడు. దీనిని గుర్తించిన రామకో యాజమాన్యం. ఈ నెల ఏడో తేదీన చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో యాజ మాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో చిల్లకల్లు ఎస్ఐ సతీష్ నమోదు చేసి సాంబశివరావును అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా గత నెల కర్మాగారం వ్యవస్థాపక దినోత్సవం రోజున ఈసాంబశివరావు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవటం గమనార్హం. తమకు న్యాయం చేయాలని కోరుతూ దాదాపు 40 మంది వరకూ బాధితులు కర్మాగారం చుట్టూ తిరుగుతున్నారు. తమ నుంచి దాదాపు రూ. కోటిపైనే వసూలు చేశారని వారు ఆరోపిస్తున్నారు.

## ముక్తేశ్వర స్వామి ఆలయ సంప్రోక్షణ, విగ్రహముల ప్రతిష్ట ,కళ్యాణం



**ఆగిరిపల్లి ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి స్థానిక మెట్ల కోనేరు వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి ఆలయ సంప్రోక్షణ, పునః ప్రతిష్ట కార్యక్రమము వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయమే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచ ద్రవ్యపాసన, మండపారాధన, విగ్నేశ్వర, 60 కేజీల పంచలోహ అయ్యప్ప విగ్రహం, కుమారస్వామి ల విగ్రహములకు పంచామృతాభిషేకములు, కశాన్యాస మూల మంత్ర హెూమము, విగ్నేశ్వర, 60 కేజీల పంచలోహ అయ్యప్ప విగ్రహం, కుమారస్వామి విగ్రహముల ప్రతిష్ట లు, పూర్ణాహుతి, శివపార్వతుల శాంతి కళ్యాణము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములలో గ్రామ ప్రముఖులు మదుపల్లి గోపాల్, యండూరి ప్రణీత్, జూలూరు చంద్రమౌళీశ్వర రావు, మాదల బుజ్జి, పమర్తి నరసింహారావు పాల్గొన్నారు. శ్రీ ముక్తేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## ఎన్ ఎస్ డి సి ఇంటర్నేషనల్, టాలెంట్‌కార్ప్

# టెక్ అడ్వైజరీ ఎంఓయూ



**అమరావతి 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** ఎన్ ఎస్ డి సి ఇంటర్నేషనల్, ఎండి, సీఈవో వేద్ మణి తివారీ , టాలెంట్ కార్పొరేషన్ మలేషియా బెర్హాద్ (టాలెంట్ కార్ప్), గ్రూప్ సీఈవో థామస్ మాథ్యూ కౌశల్ భవన్‌లో జయంత్ చౌదరి సమక్షంలో అవగాహన ఒప్పందం పై సంతకం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) భారత ప్రభుత్వ విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ, "మా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం పరిశ్రమ అవసరాలపై బలమైన దృష్టితో రూపొందించబడిందన్నారు. విస్తృతమైన అట్టడుగు సర్వేలను నిర్వహించడం ద్వారా, మేము క్లిష్టమైన నైపుణ్య అంతరాలను గుర్తించామన్నారు. వాటిని తగ్గించడంలో స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రెండు దేశాలకు పరస్పర అభ్యాసం వృద్ధికి విలువైన అవకాశాలను అందిస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం సహకారం యొక్క రెండు ప్రాథమిక రంగాలపై దృష్టి సారిస్తుందన్నారు. మలేషియా యొక్క ప్రతిభ పర్యావరణ వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్ , డిజిటల్‌గా ధృవీకరించదగిన ఆధారాలను అమలు చేయడమన్నారు. మలేషియాలో సంభావ్య అమలు కోసం ఎన్ ఎస్ డి సి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అధ్యయనం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ కార్పొరేషన్ మలేషియా మానవ వనరుల శాఖ మంత్రి వైబీ స్టీవెన్ సిమ్ చీ కియోంగ్ మాట్లాడుతూ మలేషియా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు భారత్‌తో జరిగిన చర్చ ఈ భాగస్వామ్యానికి దారితీసిందని అన్నారు. కొత్త ఎమ్ఒయుతో, మేము మా సహకారాన్ని మరింత తీవ్రతరం చేస్తామనీ, రెండు మంత్రిత్వ శాఖలకు, మా రెండు దేశాలకు మరింత గొప్ప విజయాన్ని సాధిస్తాము" అని ఆయన చెప్పారు.

## శామ్‌సంగ్ నుంచి ఏఐ వాషింగ్ మెషీన్‌ల శ్రేణి




**విజయవాడ, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ఈ సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు 10 వాషింగ్ మెషీన్‌లను పరిచయం చేయబోతున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్ లోడ్ ఏఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసింది. కంపెనీ యొక్క హైఎండ్ బెస్పోక్ ఏఐ సిరీస్ గృహోపకరణాలు, మెరుగైన కనెక్టివిటీని, స్మార్ట్ హోమ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉన్న తెలివైన, వినియోగదారు స్నేహపూర్వక పరిష్కారాలతో అనుకూలమైన అనుభవాలను అందిస్తాయి. ఈ శ్రేణి శామ్‌సంగ్ ఇండియా మొత్తం వాషింగ్ మెషీన్ల పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరింపజేస్తూ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని శామ్‌సంగ్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

## ఫాస్ట్రాక్ స్మార్ట్ నుంచి బోల్డ్ అండ్ ఫ్యాషన్ ఫార్వర్డ్ మెటల్ సిరీస్




**విజయవాడ, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** యువత కోసం భారతదేశపు ప్రముఖ ఫ్యాషన్ టెక్ బ్రాండ్ ఫాస్ట్రాక్ స్మార్ట్, తమ నూతన శ్రేణి ఆకర్షణీయమైన మెటల్, సాంకేతికంగా అధునాతన స్మార్ట్‌వాచ్‌ల యొక్క కొత్త శ్రేణిని పరిచయం చేసింది. ఈ శక్తివంతమైన కొత్త కలెక్షన్ సజావుగా నాణ్యమైన డిజైన్‌ను, అత్యాధునిక ఫీచర్లతో సరసమైన ధరను మిళితం చేస్తుంది. ఈ మెటల్ సిరీస్ విడుదల సందర్భంగా టైటాన్ కంపెనీ లిమిటెడ్ వేరబుల్స్ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ ఆదిత్య రాజ్ మాట్లాడుతూ, "ఫాస్ట్రాక్ స్మార్ట్ దాని ప్రత్యేక శైలి, సాంకేతికతతో యూత్ ఫ్యాషన్‌ని పునర్నిర్వచించింది. ట్రెండ్‌సెట్టింగ్‌ను అందించడం లో మా నిబద్ధతకు మెటల్ సిరీస్ నిదర్శనం. ఈ కలెక్షన్ స్మార్ట్‌వాచ్ విభాగాన్ని మాత్రమే కాకుండా ఆధునిక యువతకు ఆకర్షణీయమైన యాక్సరీగా మారుతుందని మేము నమ్ముతున్నాము. ఫాస్ట్రాక్ స్మార్ట్ వద్ద, మేము వెరబల్ సాంకేతికతలో అగ్రగామిగా ఉండటానికి కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

## రొమ్ము క్యాన్సర్ శస్త్రచికిత్సలో కొత్త శకానికి నాంది పలికిన అపోలో క్యాన్సర్ సెంటర్




**విజయవాడ, 22 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** రొమ్ము క్యాన్సర్ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మొట్టమొదటి యూనిపోర్టల్ రోబోటిక్ అసిస్టెడ్ బ్రెస్ట్ సర్జరీని హైదరాబాద్ అపోలో క్యాన్సర్ సెంటర్ నిర్వహించింది. అపోలో క్యాన్సర్ సెంటర్ సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో బృందం ప్రదర్శించిన ఈ వినూత్న శస్త్రచికిత్స సాంకేతికత, ప్రత్యేకమైన ఖచ్చితత్వంతో ప్రయోజనాలను అందిస్తుంది. ఇది పైన పేర్కొన్న రాష్ట్రాల్లో రొమ్ము క్యాన్సర్‌ల చికిత్సలో కొత్త శకానికి నాంది పలుకుతుంది. వినూత్న శస్త్రచికిత్స గురించి డాక్టర్ గౌడ్ మాట్లాడుతూ, "చంకలో కేవలం 3 సెం.మీ. చిన్న కోతను ఉపయోగించి, శస్త్రచికిత్స బృందం అధునాతన డా విన్సీ ఎక్స్ఐ ఆర్మ్ ద్వారా రొమ్ము ప్రాంతాన్ని యాక్సెస్ చేసింది. ఈ ప్రక్రియ చనుమొన, ఐరోలాను విడిచిపెట్టడానికి అనుమతిస్తుంది. రోగులకు కాస్మెటిక్ ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. యు-ఆర్ఎబీఎస్ టెక్నిక్ రొమ్ము క్యాన్సర్‌కు నివారణ విధానాన్ని అందించడమే కాకుండా, శస్త్రచికిత్స తర్వాత రోగులు వారి శరీర ఇమేజ్‌ని నిలుపుకునేలా కూడా ఇదినిర్ధారిస్తుంది. మా రోగుల మానసిక క్షేమానికి ఇది చాలా కీలకం" అని పేర్కొన్నారు. ఈ చికిత్స ఫలితాలు అత్యంత ఆశాజనకంగా ఉన్నాయని అపోలో క్యాన్సర్ సెంటర్ తెలంగాణ రీజియన్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర బాబు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం



**ఆగిరిపల్లి ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నూగొండపల్లి సచివాలయం లో ఈరోజు మల్లి బోయినపల్లి గ్రామంలో ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జాస్తి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు అవసరమై న రక్తపరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని అన్ని గృహాలలో దోమల నివారణకు పైరిత్రమ్ అనే క్రిమి సంహారక మందు ను పిచికారి చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జాస్తి జగన్మోహన్ మరియు యం పి హెచ్ ఇ ఓ రత్న బాబు , చెన్నారెడ్డి మరియు సూపర్ వైజర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎంపీ, ఎమ్మెల్యేలు

**ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి 17 మంది మృతి 45 మందికి తీవ్ర గాయాలు**



**అనకాపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**అచ్చుతాపురం ఎస్సీజెడ్‌లో ఎఫెన్సియా కంపెనీలో జరిగిన భారీ పేలుడు రియాక్టర్ పేలి 17 మంది మృతి చెందగా 45 మందికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. అనకాపల్లి ఉషా ప్రేమ్ ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. గాయాలై 45 మంది ప్రమాద బాధితులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, కొణతాల రామకృష్ణ మాజీ రాష్ట్ర మెడికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు శాసనసభ్యులు పీల గోవిందా సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ పీవీ మాధవన్ గవరసాధికారిత సమితి కన్వీనర్ మల్ల సురేంద్ర జిల్లా టిడిపి అధ్యక్షులు భక్తులు తాతబాబు మాజీ టిడిపి అధ్యక్షులు దాడి రత్నాకర్లు హాస్పిటల్ సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు అనంతరం చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అవసరమైతే పట్టణ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. కంపెనీలో జరిగిన భారీ విస్ఫోటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు క్షతగాత్రులకు ప్రభుత్వ అండగా ఉంటుందని ఆందోళన చందవలసిన పనిలేదని పేలుడుక సంభవించిన వివరాలను తెలుసుకొని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు అన్నారు జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఇప్పటికే కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా అచ్యుతాపురం ఎస్సీ జడ్‌లో గల కంపెనీ లను అప్రమత్తం చేస్తామన్నారు. విస్ఫోటనపై విచారం వ్యక్తం చేశారు.

# ఎసెన్షియ ఫార్మా ప్రమాద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

**సిఐటియు నాయకులు బాధితు కుటుంబాలు ఎన్టీఆర్ హాస్పిటల్ ధర్నా..**



**అనకాపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం ఫార్మా ఎసెన్షియ కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన 18 మంది కార్మికులు ఉద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబాలకు ఉపాధి కల్పించాలని హాస్పిటల్ ఎదురుగా బాధితులతో సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితులు తక్షణమే పరిహారం చెల్లించకపోతే శవాలను తీసుకెళ్లమని ఎన్ని రోజులైనా ఇక్కడే ఉంటామని తెలిపారు. ఈ సంఘటన జరిగి 24 గంటలు అవుతున్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వివరిస్తుందని ఇప్పటికైనా స్పష్టమైన ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కనీసం మార్చురీ దగ్గరికి ప్రజాప్రతినిధులు ఎవరు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. కంపెనీ యాజమాన్యాలకు తొత్తులు ప్రజాపతి నిధిలు వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీల వద్ద ఎన్నికల పేరుతో ముడుపులు ఇస్తున్నారని, దానివలన ప్రజాప్రతినిధులు కంపెనీ యజమానులకి అనుకూలంగా వ్యవహరించి బాధితులను కనీసం పరామర్శించడానికి కూడా రావడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కనీసం స్పందించుకోవడం దుర్మార్గం అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనపై ఉన్న శ్రద్ధ బాధితుల పరామర్శించడంలో లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు లక్షలు ప్రకటించడాన్ని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్ ఇప్పటివరకు ఆసుపత్రి వద్దకు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ ప్రమా దంపై స్పందన కూడా కంపెనీ యజమాను చూపించలేదని కంపెనీ యాజమాన్యంపై చట్టరీత్యా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, సిపిఎం మండలం కార్యదర్శి గంటా శ్రీరామ్, అల్లు రాజు పి.చలపతి మృతి చెందిన వారి బంధువులు పాల్గొన్నారు.

# కోరుకొండ సిఐగా వై.సత్యకిషోర్ బాధ్యతలు

- శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరం
- సర్కిల్ పరిధిలో నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు





**కోరుకొండ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వై.సత్య కిషోర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరం రూరల్ సర్కిల్ నుండి బదిలీపై ఆయన కోరుకొండ వచ్చారు. సత్య కిషోర్ గతంలో రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐగా, నందిగామ రూరల్, ఏలూరు టౌన్, విజయవాడ సిటీ నందు ట్రాఫిక్, సిసిఎస్, పోలీస్ స్టేషన్ సర్కిల్ నందు ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఇంతవరకు కోరుకొండ సిఐగా బాధ్యతలు నిర్వర్తించిన అడపా నాగమురళి బదిలీపై రిలీజ్ అయ్యారు. ఈసందర్భంగా కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్, గోకవరం ఎస్సై వి.నాగ వెంకట పవన్ కుమార్, సీతానగరం ఏఎస్ఐ, సీఐ కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండల జనసేన పార్టీ కన్వీనర్ అడ్డాల శ్రీనివాస్ కోరుకొండ సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సీఐను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ మాట్లాడుతూ, గంజాయి అమ్మకాలు, రవాణా నివారణ, మహిళలపై అకృత్యాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కోరుకొండ సర్కిల్లో కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాల్లో నైట్ బీట్ ఏర్పాటు చేసి నేరాల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడతామని వివరించారు. దొంగతనాలు, నేరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని, అసంఘిక కార్యక్రమాలను సహించేది లేదని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కోరుకొండ, గోకవరం ఎస్సైలు ఆనంద్ కుమార్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలోనూ గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలి

**-ఎంపీడీవో శ్రీ వెంకటాచార్య**



**అయినవిల్లి, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకం మండలంలో ప్రతి గ్రామంలోని ది23 -08-2024 తేదీన ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ప్రత్యేక గ్రామసభలు పంచాయతీ కార్యదర్శులు స్థానిక సర్పంచి యొక్క అధ్యక్షతన తప్పనిసరిగా నిర్వహించాలని ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్య తెలిపినారు.గ్రామ సభలోని చర్చించవలసిన విషయములు వేతన దారుల హక్కులు, బాధ్యతలు మరియు విధి విధానాలు గ్రామసభలో చదివి వినిపించుట, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో జరుగుచున్న అన్ని పనులకు సంబంధించిన ఖర్చులు వివరాలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 -25 లో కొత్తగా గుర్తించిన పనులను గ్రామసభలో చదివి వినిపించుట, సోషల్ ఆడిట్ యొక్క ఆవశ్యకతను మరియు 2022- 23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహిం చిన సామాజిక తనిఖీ నివేదికను మరియు ఆయా గ్రామ పంచా యతీల విషయములను గ్రామపంచాయతీలో ప్రజల సమక్షంలో చదివి వినిపించి ప్రజామోదము పొందవలెను. ముఖ్యంగా గ్రామం లోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు, రైతులు, పెద్దలు, గ్రామ ప్రజలు మరియు సచివాలయం సిబ్బంది అందరూ కూడా అధిక సంఖ్యలో హాజరైనట్లుగా చూడాలని అయినవిల్లి ఎంపీడీవో తాటి శ్రీ వెంకటాచార్య చెప్పినారు. ప్రతి గ్రామంలోనూ గ్రామసభ నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమి ంచడం జరిగిందని ఎంపీడీవో తెలిపినారు. గ్రామసభపై పంచాయతీ కార్యదర్శి మరియు సంబంధిత ఉద్యోగస్తులు విస్తృత ప్రచారం చేసి విజయవంతం చేయాలని తెలిపారు.



తాడేపల్లిగూడెం వాస్తవ్యులు కలిశెట్టి వెంకటేశ్వరరావు రామలక్ష్మి దంపతులు శ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శించి శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌నకు విరాళంగా 50,000/-లు ఇచ్చినారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి స్వామి వారి చిత్రపటంను అందజేసినారు.



# ఇంటర్ విద్యార్థులకు బ్యాగ్లు పంపిణీ

**కోరుకొండ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ శ్రీరాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్జెడీ ఐ.శారద గురువారం బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ ఎస్.రామచంద్రరావు, రమతి పాల్గొన్నారు.

# వరి పంటపై అవగాహన సదస్సు




**రావికమతం. ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** కృషి విజ్ఞాన కేంద్రం మరియు రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రావికమతం మండలం మత్స్యవానిపాలెం గ్రామంలో వరి పంటపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజు కుమార్ మాట్లాడుతూ వరి మెదటి దశ లో 50 కేజీల డిఎపి, 20కేజీల యూరియా, 15కేజీల పోటాష్ ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. వరిపై రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ సమాచారం కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సత్తిబాబు, ల్యాబ్ టెక్నిషియన్ స్రవంతి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమల రావు, రామచంద్రరావు, రైతులు తదితరులు పోల్గోన్నారు.

# వల్లంపూడి హెల్త్ సెంటర్‌కు దారేది?

**ఆవరణం అంతా తుప్పలూ డొంకలే... భయకంపితులను చేస్తున్న విష సర్పాలు... పట్టించుకోని పాలకులు...**



**వేపాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**లక్షలాది రూపాయల వ్యయంతో అవసరమైన భవనాలను అందంగా నిర్మిస్తారు.అందులో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు సిబ్బందిని నియమిస్తారు.మా ప్రభుత్వం హయాంలో ప్రజల కోసం తామే నిర్మించామని గొప్పగా చాటింపు వేస్తారు.కానీ ఇతర మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలం అవుతారు.నేటి తరం నాయకుల పనితీరుకు ఇది పూర్తిగా అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని వల్లంపూడి గ్రామంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గ్రామ ప్రజల ఆరోగ్య సౌకర్యార్థం భారత నిర్మాణ సేవా కేంద్రం పేరిట డాక్టరు వైఎస్ఆర్ విలేజి హెల్త్ సెంటర్ భవనాన్ని నిర్మించారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు సిబ్బందిని నియమించారు. కానీ రోగులు సిబ్బంది ఆస్పత్రి లోపలకు రావడానికి పోవడానికి సరైన దారిలేదు. ఆస్పత్రి ఎదర భాగమంతా తుప్పలు డొంకలతో నిండిపోయి ఉండడంతో అక్కడ విష సర్పాలు చేరి రోగులను సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సరైన దారి లేక తుప్పలు డొంకలు తెగబలిసి పోయి విష సర్పాలకు నిలయమైపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణలో నిరంతరం రోగులు సిబ్బంది రాకపోకలకు వీలుగా ఆవరణ లోని తుప్పలు డొంకలు తొలగించి ఇటు రోగులకు అటు వైద్య సిబ్బందికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూజివీడులో ఘనంగా చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు





**నూజివీడు, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) ;** నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పద్మావిభూషణ్ మెగాస్టార్ 69వ జన్మదిన వేడుకలు నూజివీడు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు యర్రంశెట్టి రాము డివిజన్ అధ్యక్షులు బండారు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ పాల్గొని చిరంజీవి పుట్టినరోజు కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ అభిమానుల అయిన రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, మాజీ కౌన్సిలర్ కస్తూరి రమేష్ , ఆర్యవైశ్య ప్రముఖులు కుక్కడపు అనిల్, చిరంజీవి యువత మాజీ అధ్యక్షులు బండారు శివ, జనసేన నాయకులు ముత్యాల కామేష్ ని ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత బ్లడ్ డోనర్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ ముమ్మలినేని సునీల్ కుమార్ , నూజివీడు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి, నూజివీడు పట్టణ చిరంజీవి అధ్యక్షులు షేక్ బాజీ, కోటి నాయక్, వీర మహిళ రామిశెట్టి తేజస్విని, జనసేన నాయకులు మోచర్ల ఏలీషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నేటి కార్యక్రమం వివరాలు



**నూజివీడు, ఆగస్టు 22, (ఆంధ్రపత్రిక) ;** ముసునూరు మండలం, గోపవరం గ్రామంలో ఉదయం 7 గంటలకు పెద్ద దేవర గంగమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. తదుపరి రమణక్కపేట గ్రామంలో ఉదయం 10 గంటలకు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది నూజివీడు మండలం, మిట్టగూడెం గ్రామంలో ఉదయం 11:30 నిమిషాలకు గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. అనంతరం బోరవంచ గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. ఆగిరిపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమాలలో అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# గ్రామ సభలో ముఖ్య అతిథిగా సారథి

**ఆగిరిపల్లి ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నేడు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి పి శంకర్రావు తెలియజేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే గ్రామసభలో నూజివీడు శాసనసభ్యులు రాష్ట్ర గృహ సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పాల్గొంటారని తెలిపారు. మండలంలో జరిగే గ్రామ సభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను తెలియజేయాలని కోరారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్వహించు కార్యక్రమాలు గురించి ప్రజలు తమ అభిప్రాయాల్ని తెలియపరచి గ్రామాల అభివృద్ధికై అందరూ సహకరించాలని తెలిపారు.రైతులు పాల్గొని తమ వ్యవసాయ భూములలోనీ సమస్యలను గురించి గ్రామసభలో చర్చించడం జరుగుతుందని కావున మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో నిర్వహించు సభలకు రైతులు పాల్గొనాలని కోరారు.

**ఆంధ్రపత్రిక వార్తకు స్పందన**

# ఆక్రమిత భూములును పరిశీలించిన అధికారులు



**తొట్టంబేడు, ఆగస్టు22, (ఆంధ్రపత్రిక) :** తొట్టంబేలు మండలంలోని పెద్ద కన్నలి రెవెన్యూ పరిధిలోని జ్ఞానంబ కండ్రిగ చెరువు "దర్జాగా కబ్జా" అనే వార్త గురువారం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు తమ సిబ్బందిని పంపించి ఆక్రమిత భూములపై సర్వే చేయించారు. గురువారం పెద్ద కన్నలి వీఆర్వో రాఘవయ్య జ్ఞానంబకండ్రిగ చెరువు కబ్జాపై పరిశీలించారు. చెరువు ఆక్రమిత భూములు కాకుండా సెటిల్మెంట్ పట్టాలు కూడా ఉన్నాయని, వారి పరిధిలో భూములు వరకే ఆధీనములో ఉంచుకోవాలని చెరువు స్థలాన్ని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమణ జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని గురువారం తహశీల్దార్ మధుసూదన్ రావు కోరారు.

# మహిళలకు ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమం

**- వాసన్ సంస్థ ఏడి డాక్టర్ సన్నీ**

**వేపాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** మండలంలోని కొండ గంగు బూడి గ్రామం లో గల బంగారయ్యపేట గ్రామంలో సభలు ప్రాజెక్టు ఆధ్వర్యంలో వాసన్ సంస్థ ఏడి సన్నీ ఎస్.హెచ్.జి మహిళలకు ఆరోగ్యం, పోషకా హారంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసన్ సంస్థ ఏడి డాక్టర్ సన్నీ హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ మాస్టర్ సరోజినీ మహిళలకు శిక్షణ అందించారు. కుటుంబంలో అందరికీ ఆహారం అందించే బాధ్యత మహిళలదే కాబట్టి పూర్తిగా పోషకాహారం అందించినట్లయితే ఆ కుటుంబంలో పిల్లలు,పెద్దలు,ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోషకాహారం అందించాలంటే ముందుగా ఆ మహిళకి పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.రోజూ తినే ఆహారంలో చిరుధాన్యాలు పప్పు దినుసులు,పండ్లు, పాలు, గుడ్లు తీసుకుంటే శరీరానికి పలు రకాల పోషకాలు అందుతాయన్నారు. తద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి మనిషి ఏడు రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ పెరటిలో ఆకుకూరలు, కూరగాయలు,దుంపజాతి, తీగజాతి,మొక్కలను పెరటిలో పెంచడం వలన ఇంటి వద్ద పెరటిలో పౌష్టికాహారం దొరుకుతుందని డాక్టర్ సన్నీ మహిళలకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో ప్రతి కుటుంబానికి 18 రకాల విత్తనాలు కలిగిన కిచెన్ గార్డెన్ కిట్‌ను పంపిణీ చేశారు. అదే విధంగా రీజనల్ టీం ఆర్టీవో ప్రకాష్, స్టేట్ ఆఫీస్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ దిబోతం, మండలంలో రైతులు సాగు చేస్తున్న పకృతి వ్యవసాయ క్షేత్రాలను విసిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా కాంపాక్ట్ బ్లాక్స్ పరిశీలన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ వెంకట్రావు, సబల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రావణి, క్లస్టర్ కోఆర్డినేటర్ స్వామి,రైతు సాధికార సంస్థ సభ్యులు ఎన్ఎఫ్ఏ వరప్రసాద్, ఎంటిఎల్ వసంత,ఎంటి ఈశ్వర్,అంగన్వాడి కార్యకర్తలు, రైతు సాధికార సంస్థ యూనిట్ క్యాడర్స్ సిపిస్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివక్షత లేకుండా తూర్పు నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తాం

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** కూటమి ప్రభుత్వంలో ఎటువంటి వివక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టిడిపి కార్పొరేటర్లు గెలిచిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయకుండా విపక్షత చూపారని మా కూటమి ప్రభుత్వంలో విపక్షత లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం 9వ డివిజన్ ఆంజనేయ స్వామి గుడి రోడ్ లోని 46.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ లకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో అభివృద్ధి దిశగా పయనిస్తుందని పాత గుంటూరు లో ఉన్న రోడ్డు డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కరించ బోతున్నామని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని మా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాస్, జస్వంత్, అల్లం బాజీ, జడ సురేష్, వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

# బాలలను ఇన్స్పైర్ చేసి బాల శాస్త్రవేత్తలుగా మార్చండి



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఇన్స్పైర్ మనాక్ వేదికను ఉపయోగించుకుని అన్వేషణాత్మక ఆలోచనలు కలిగిన విద్యార్థులను శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రోత్సహించాలని గుంటూరు ఉపవిద్యా శాఖాధికారి పి.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గుంటూరులోని స్థానిక పరీక్షా భవన్ నందు జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇన్స్పైర్ మానాక్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల చిట్టి బుర్రలలో గట్టి ఆలోచనలు ఉంటాయని వాటికి పదును పెడితే బాల శాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల మధ్య ప్రాజెక్టుల పోటీలు నిర్వహించాలని అన్నారు. స్థానిక సమస్యలకు పరిష్కారాన్ని చూపే వినూత్నమైన ప్రాజెక్టులను మాత్రమే నామినేషన్లలో చోటు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గుంటూరు జిల్లాలోని ప్రతి ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు నామినేషన్లు, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు వినూత్న ప్రాజెక్టు లను మాత్రమే ఎంపిక చేసి పదివేల రూపాయల అవార్డును ప్రకటిస్తారన్నారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ సైన్స్ అధికారి మధుకుమార్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలని అన్నారు. అత్యుత్తమ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దడం సైన్స్ ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 10 సంవత్సరాల పాటు సైన్స్ అధికారిగా సేవలందించిన మధుకుమార్ ను సైన్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి శివనాగేశ్వరరావు, అప్పారావు, శివశంకర్, మల్లి కార్జునరావు, గంగాధర్, జాకిర్ హుస్సేన్ రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డి.ఐ ఖాసిం, పల్నాడు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య మరియు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనధికార ప్రకటనల హోర్డింగ్స్‌పై కమిషనర్ కన్నెర్ర





**అనధికార, ఫీజులు చెల్లించని హోర్డింగ్స్ ని తక్షణం తొలగించాలని ఆదేశం. -నగరంలో అనధికార హోర్డింగ్స్ తొలగింపు పై స్పెషల్ డ్రైవ్ -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్**

**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** నగరపాలక సంస్థ అనుమతితో నగరంలో ఏర్పాటు చేసిన ప్రతి ప్రకటన బోర్డ్ నిర్దేశిత మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని, అనుమతి లేని బోర్డ్ లను తొలగిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఫీజులు చెల్లించని, అనధికార హోర్డింగ్లు, బోర్డ్ లను, ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్రకటనల హోర్డింగ్స్ యజమానులు మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు సక్రమంగా చెల్లించాలని, లేకుంటే సదరు బోర్డ్ లను తొలగించి, ఫీజుల వసూళ్లకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం నుండి నగరంలో పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలో షుమారు 120కి పైగా అనధికార హోర్డింగ్ లను తొలగించారన్నారు. అనధికార బోర్డు, హోర్డింగ్స్ నగరంలో ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటిని వెంటనే తొలగించడానికి పట్టణ ప్రణాళిక అధికారులు స్పెషల్ టీంను అందుబాటులో ఉంచాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. నగరంలో వార్డ్ సచివాలయాల వారిగా ప్లానింగ్ కార్యదర్శులు అనధికార, ఫీజులు చెల్లించని బోర్డ్ లను గుర్తించి, వాటిని తొలగించాలన్నారు. పలు ప్రాంతాల్లో ఇష్టానుసారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని కూడా తొలగించాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్ల విస్తరణ చేస్తున్నామని, కొందరు రోడ్ల మీద వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కల్గిస్తున్నారన్నారు. రోడ్, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపులో రాజీపడకూడదన్నారు. పట్టణ ప్రణాళిక అధికారుల ద్వారా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని, తమ క్షేత్ర స్థాయి పర్యటనలో ఎక్కడైనా అనధికార బోర్డ్ లు గుర్తిస్తే సంబందిత కార్యదర్శిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రకటనల బోర్డ్ ల నిర్వహకులు తప్పనిసరిగా బకాయిలతో పాటుగా ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలన్నారు.

# గ్రామ సభలో పాల్గొని గ్రామ అభ్యున్నతికి తోడ్పడండి

## ఎంపీడీవో శర్మ



**వేటపాలెం, ఆగస్టు 22 (ఆంధ్ర పత్రిక):** వేటపాలెం మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 23న జరిగే గ్రామసభలను ప్రజలు విరివిగా పాల్గొని సద్విని యోగం చేసుకోవాలని వేటపాలెం ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం నుండి పత్రిక ప్రకటన వెలువడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో చేయవలసిన పనులు చేయబడిన పనులు గుర్తించబడిన పనులకు సంబంధించి వివిధ పంచాయతీల్లో కేటాయించబడిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది నిర్వహిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, జాబ్ కార్డ్ లబ్ధిదారులు పాల్గొని గ్రామంలో చేపట్టవలసిన పనులను ప్రతిపాదించి గ్రామ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

# వివిఐటిలో స్పర్ధ-2,24 ప్రారంభం



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో (ఎ.సి.ఎమ్) అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మిషనరి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అగష్టు 22,23 తారీఖులలో రెండురోజుల పాటు నిర్వహించు స్పర్ధ-2కే24 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 కళాశాలల నుండి 210 గ్రూపులు, 4278 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. రెండు రోజులపాటు నిర్వహించనునన్న ఈ కార్యక్రమములో అల్గో అరేనా, ట్రెజర్ ట్రూపర్, గేమ్ ఆఫ్ కోడ్, రిడిల్ ర్యాం పేజ్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నారు. ఈ సదస్సుకు హాజరైన విద్యార్థులకు అత్యాధునిక వర్చువల్ రియాలిటీ సాంకేతికతతో ఆటలు ఆడించారు. ఈ వేడులలో భాగంగా సాంకేతిక నైపుణ్యాల పెంపుదల, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సంస్థ సిర్కానా, ప్రొడక్ట్ డెవలప్మెంట్ టీమ్ లీడ్ డా రాజేష్ బండికల్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.సి.ఎమ్ క్రానికల్ 2024 పుస్తకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా రాజేష్ బండికల మాట్లడుతూ విద్యార్థులు అధునాతన సాంకేతికతను ఎల్లప్పుడూ అందిపుచ్చుకోవాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు నూతన సాంకేతితను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

# ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు యాభై శాతం ఫీజు రాయితీ

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కి ఉమ్మడి గుంటూరు జిల్లా జర్నలిస్టులు వినతి



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** రాష్ట వ్యాప్తంగా జర్నలిస్టులు వివిధ పత్రికలు, ఛానెల్స్ లో సుదీర్ఘకాలంగా జర్నలిస్టులుగా పని చేస్తున్నాము. అయితే ప్రవేటు పాఠశాలల్లో ఫీజులు ఎక్కువుగా ఉంటున్నాయి. ఇదే సమయంలో మాకు వచ్చే జీత భత్యాలు తక్కువుగా ఉంటున్నాయి. ఈ క్రమంలో ప్రవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న గుర్తింపు పొందిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరుకుంటున్నాము. 2014 -19 మధ్య అప్పటి మంత్రుల సూచన మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రవేటు పాఠశాలల్లో కలెక్టర్ సర్క్యులర్ మేరకు యాభై శాతం ఫీజు రాయితీ మానవతా దృక్పథంతో ఇవ్వడం జరిగింది. ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించాయి. అయితే 2019- 2024 మధ్యలో అప్పటి మంత్రులు ఈ విషయంలో శ్రద్ధ వహించకపోవడంతో ప్రవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు యాభై శాతం ఫీజు రాయితీ అమలు కాలేదు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపధ్యంలో తమరు ప్రత్యేక శ్రద్ద వహించి జర్నలిస్టుల పిల్లలకు యాభై శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# "ప్రజ్ఞ" పాఠశాలలో "ఇస్కాన్' చిత్రలేఖన పోటీలు



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థలలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఇస్కాన్ అంతర్జాతీయ కృష్ణ సమాజం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ నైతిక విద్య ప్రచార బాధ్యులు హరే కృష్ణ ప్రభు జి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతతో పాటు భక్తి భావాలు పెంపొందించేందుకు చిత్రలేఖనం, రాధాకృష్ణుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యా బోధనతోపాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కావలసిన అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ కమలకాంత దాస్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు ఉపాధ్యాయులు దాసరి లక్ష్మి పోకూరి లత, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# నిజ జీవితంలో మెగాస్టార్ చిరంజీవి అలుపెరగని సూర్యుడు

## వేదసీడ్స్‌లో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** సినిమా రంగంలో, నిజ జీవితంలో మెగాస్టార్ చిరంజీవి అలుపెరగని సూర్యుడు అని వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక అరండల్ పేట 11/3 లోని వేద సీడ్స్ ప్రధాన కార్యాలయంలో సినీ హీరో పద్మవిభూషణ్ డా. చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ తో కలసి ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ ను కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏ రంగంలో నైనా సరే నెంబర్ వన్ స్థానం దక్కించుకోవడం అంటే అంత సులువు కాదని, ఇందుకు కఠోర శ్రమ, గొప్ప క్రమశిక్షణ, ఉన్నతమైన వ్యక్తిత్వం, సేవా గుణం, ఇవన్నీ మెగాస్టార్ చిరంజీవి లో 100 శాతం ఉండబట్టే నేడు కోట్లాదిమంది అభిమానుల్లో చోటు సంపాదించుకుని, తెలుగు వెండితెరపై సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, అలాంటి మహోన్నత వ్యక్తి గురించి దేశ వ్యాప్తంగా ఎంబీఏ కోర్స్ సిలబస్ లో పొందుపరచి భవిష్యత్ తరాలకు ఆయన గొప్పతనం తెలిసేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈడీ తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ చిరంజీవి అనే నాలుగు అక్షరాలు యావత్ ప్రపంచానికి పరిచయం అక్కరలేని హీరో అని, ఆయన ఓ కళాకార్మికుడని, సినిమా మీద అయనకున్న ప్రేమ మాటల్లో చెప్పలేనిదని, వయసుతో పాటు ఆయన మీద అభిమానం అభిమానులకు పెరిగిందే గానీ, ఇంచు కూడా తగ్గలేదని, తెలుగు సినిమాలకు నూతన ఒరవడిని తీసుకొచ్చి, 40 దశాబ్ధాలు అందరి మనసుల్లో కొలువై మకుటం లేని మహారాజుగా ఉన్నారని అన్నారు. చిరంజీవి ఫ్యాన్స్ అంటే ఒక క్రమశిక్షణ, బాధ్యతతో ఉంటూ ఆయన బాటలో నడుస్తూ అవసరానికి రక్తదానం, నేత్రదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరును తీసుకువస్తున్నారని తెలిపారు. సినిమా, పారిశ్రామిక రంగాల్లో ఎంతో మందికి తోడ్పాటును అందచేస్తూ ప్రతి ఒక్కరికి ఆయన సొంత అన్నయ్య అయ్యారని, 2025 సంకాంత్రికి విడుదల కాబోతున్న ఆయన చిత్రం విశ్వంభర అంఖడ విజయం సాధించి నూతన రికార్డులను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోట రంగారావు, గుడి సతీష్ కుమార్, తాయి శ్రీనివాసరావు, తేలప్రోలు వెంకట్రావు, ఆళ్ళ భాస్కర్, గాజుల సాయిరాం, పసుపులేటి రమేష్, వేద సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జి.ఎస్.టి ఆడిట్ రాష్ట్ర కార్యాలయాన్ని గుంటూరుకు తీసుకురండి

## సి .బి. ఐ. సి రాష్ట్ర పెన్షనర్ల సంఘం



**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** కేంద్రప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం విశాఖపట్నంలో ఉన్న సి.జి.ఎస్.టి ఆడిట్ కమీషనరేట్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని గుంటూరుకు తరలించాలని ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) శాఖకు చెందిన రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సెంట్రల్ జి.ఎస్.టి రాష్ట్ర ఆడిట్ కమీషనర్ పి.ఆనంద్ కుమార్ ను గుంటూరు కాకాని రోడ్ లోని జి.ఎస్.టి ఆడిట్ సర్కిల్ కార్యాలయంలో గురువారం పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి.వివేకానంద, గద్దె తిలక్ లు మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా వున్న సెంట్రల్ జి.ఎస్.టి చీఫ్ కమీషనర్ కార్యాలయం అమరావతి కి, విశాఖ ఆడిట్ కమీషనరేట్ కార్యాలయం గుంటూరుకు తరలిపోవాలని పది సంవత్సరాల క్రితమే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఎలాంటి మార్పు జరగలేదన్నారు. ఈ పదేళ్ల కాలంలో విశాఖలో ఎంతో మంది చీఫ్ కమీషనర్లు, ఆడిట్ కమీషనర్లు పనిచేసినప్పటికి బోర్డ్ నోటిఫికేషన్ ప్రకారం కార్యాలయాలను తరలించాలనే ఆలోచన రాకపోవటం విస్మయాన్ని కలగచేస్తుందన్నారు. శాఖపరంగా ఢిల్లీ నుంచి జారీ అవుతున్న అధికారుల బదిలీ ఉత్తర్వుల్లో కూడా ఆడిట్ పోస్టింగ్స్ విషయంలో విశాఖ ఆడిట్ అని కాకుండా గుంటూరు ఆడిట్ అనే పేర్కొంటున్నారన్నారు. కానీ ఇక్కడ పరిస్థితి ఢిల్లీ అధికారులకు తెలియదన్నారు. సెంట్రల్ జి.ఎస్.టి రాష్ట్ర ఆడిట్ కమీషనర్ గా నూతనంగా నియమితులైన పి. ఆనంద్ కుమార్ ఈ విషయంలో చొరవ తీసుకొని ఆడిట్ హెడ్ క్వార్టర్స్ ను విశాఖ నుంచి గుంటూరుకు తక్షణమే తరలించాలని విజ్ఞప్తి చేసారు. గుంటూరు నుంచే కమీషనర్ రాష్ట్రమంతా పాలన సాగించాలని కోరారు. పెన్షనర్ల సంఘం చేసిన విజ్ఞప్తి కి ఆడిట్ కమీషనర్ స్పందిస్తూ ఈ విషయంపై తమ శాఖ చీఫ్ కమీషనర్ ను సంప్రదించి, సత్వర చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సంఘ నాయకులు టి.వివేకానంద, గద్దె తిలక్, పి.వి.సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పి.కోటేశ్వరరావు, సామ్రాజ్యం తదితరులు కమీషనర్ ను కలిసారు.

# ప్రజల క్షేమమే పోలీస్ ధ్యేయం



**పొన్నూరు,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ప్రజల క్షేమం ధ్యేయంగా పోలీస్ పనిచేస్తుందని పొన్నూరు అర్బన్ సీఐ పీ.భాస్కర్ అన్నారు. వారి శ్రేయస్సు కోసమే విధి నిర్వహణలో ఉంటామన్నారు. గురువారం నిడుబ్రోలు టిడ్కో హౌసులను ఆయన సందర్శించి అక్కడ నివసించు ప్రజలతో మాట్లా డారు .వారి సమస్యలను అడిగి తెలుసుకుని నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అక్కడ ఎటువంటి నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి సమాచారం పోలీసులకు అందించాలన్నారు. గంజాయి అమ్మినా, సేవించినా కటిన చర్యలు ఉంటాయని తెలియజేశారు . గంజాయి, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిగా పెట్టడం జరిగిందన్నారు ఎవరైనా గంజాయి అమ్మినా సేవించినా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.కింది నెంబారుకు 9440796172 కు సమాచారం అందించాలన్నారు.ఆయనతో పాటు సిబ్బంది,కాలని ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 216 పై విజిబుల్ పోలిసింగ్



**వేటపాలెం,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేటపాలెం మండలంలోని ఎన్ హెచ్ 216 లో గురువారం విజిబుల్ పోలిసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వేటపాలెం ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విజిబుల్ పోలిసింగ్ కు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తే రోడ్లపై మద్యం తాగి వాహనాలు నడిపే వారిని అరికట్టవచ్చు అన్నారు. దీని వల్ల హైవేలపై ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని తెలిపారు. తరచూ రోడ్లపై విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తే తనిఖీల్లో అక్రమాలను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు.

# ఉపాధి హామీ గ్రామ సభలకు ప్రత్యేక అధికారులను నియామకం

## ఏపీవో ఐఎన్ఎస్ కోటేశ్వరి ఎంపీడీఓ సురేష్ బాబు



**కొరిశపాడు, ఆగస్టు 22(ఆంధ్రపత్రిక ):** మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలు నేటి నుంచి జరుగు తాయని ఏపీవో ఐఎన్ఎస్ కోటేశ్వరి, ఎంపీడీఓ సురేష్ బాబు తెలియజేశారు. గ్రామ సభలకు మండలస్థాయి అధికా రులను ప్రత్యేక అధికారులను నియమించారు. కొరిశపాడు మేద రమెట్ల కు డి సురేష్ బాబు ఎంపీడీవో కుర్రవానిపాలెం, రావి నూతలకు బి అనురాధ వెలుగు ఎపిఎం పమిడిపాడు ప్రాసం గగుల పాడు రాచపూడికి ఎంఈఓ ఎల్ పున్నయ్య పి గుడిపాడు దైవాలరావూరు కు ఏ పీ ఓ ఐ ఎన్ ఎస్ కోటేశ్వరి తిమ్మన పాలెం యర్రబాలెం బొల్లవరప్పాడు కు హౌసింగ్ ఏఈ ఎం నటరాజ్ తమ్మవరం కు సిడిపిఓ కే కృష్ణకుమారి అన్నమనమూరు బొడ్డవాని పాలెం కు పి ఓబులేసు ఈవో పిఆర్, ఆర్డీ లను నియమించారు. ఉదయం 10 గంటల నుండి గ్రామసభలు జరుగుతా య ని ఏపీఓ, ఎంపీడీఓ తెలిపారు. ఈ సభలకు పంచాయతీ సర్పం చులు, కార్య దర్శులు ఎంపిటీసీ సభ్యులు జడ్పిటిసి సభ్యులు గ్రామ సచివాలయ సిబ్బంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ని బ్బంది రైతులు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు హాజరయ్యే వి ధంగాతగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఎంపీడీవో ఆదేశించారు.

# ఈనాం భూముల సాగుదారులకు పాస్ పుస్తకాలు



**బల్లికురవ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఏనాం ఏనం భూముల సాగుదారులకు రికార్డు ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తామని చీరాల ఆర్డీవో సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం బల్లికురవ తహశీల్దార్ కార్యాలయంలో ఈనాం భూముల రికార్డులు పరిశీలించి అనంతరం సాగు చేస్తున్న గ్రామాల్లో రైతుల తో ఆర్డిఓ సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రికార్డు ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తామని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.

# హసీనాను అప్పగించండి

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం. ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయ బద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెకు నమోదైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను హసీనాను తమ దేవానికి అప్పగించాలని డిమాండ్ చేసింది.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ప్రయాణికులను హడావుడిగా విమానం నుంచి దించేశారు. విమానంలో బాంబు ఉందన్న సమాచారం అందిన వెంటనే అధికారులతోపాటు ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. గురువారం ముంబై నుంచి తిరువనంతపురం వెళ్తున్న విమానానికి ఈ ముప్పు రావడంతో తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పూర్తి అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటలకు విమానాన్ని విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను విమానం నుంచి బయటకు పంపించినట్లు చెప్పారు. విమానం తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకోగానే పైలట్ బాంబు బెదిరింపు గురించి తెలియజేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.అయితే బెదిరింపు గురించి ఎవరు సమాచారం ఇచ్చారనే దానిపై ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం ప్రకారం ఫ్లైట్ 657 ముంబై నుంచి బయలుదేరింది. ఆ తర్వాత అందులో బాంబు ఉన్నట్లు బెదిరింపు వచ్చింది. అయితే బెదిరింపులో నిజం ఎంత అనేది తెలియాల్సి ఉంది. దీని గురించి విచారణ జరుగుతోంది. విమానాన్ని తిరువనంతపురం విమానాశ్రయంలో దించారు. బాంబు బెదిరింపు రావడంతో పూర్తి ఎమర్జెన్సీని ప్రకటించామని తిరువనంతపురం ఎయిర్‌పోర్టు నుంచి తెలిపారు.ఇదిలావుంటే ఇటీవల గుజరాత్, పంజాబ్, అస్సాంలోని మూడు మాల్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. బెదిరింపు అనంతరం మాల్‌ను ఖాళీ చేయించి విచారణ చేపట్టారు.

# కవితకు మరోసారి అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా, కవిత గత కొంతకాలంగా గైనిక్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జూలై 16న కూడా అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం కవిత తీవ్ర జ్వరం, నీరసంతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మళ్లీ అనా రోగ్యం బారిన పడడంతో పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత గత 5 నెలలుగా జైలులోనే ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 27కు వాయిదా వేసింది. అయితే బెయిల్ పిటిషన్‌పై ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ రోజు మా చిత్తశుద్ధి ఏంటో చూపించామని, దాని కొనసాగింపుగా గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మన గ్రామాలను మనమే పరిపాలించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా గ్రామాలు బాగుపడ్డాయని, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ ఆడిట్ కోసం పోలీసు ఉన్నతాధికారి సేవలు వినియోగించుకుంటామన్నారు. చిత్తశుద్ధితో పనిచేసే వారిని సైతం గతంలో బెదిరింపులకు గురిచేశారన్నారు. ఈ విషయంపై లోతుగా అధ్యయనం చేసే కొద్ది చాలా విషయాలు బయటపడుతున్నాయని చెప్పారు. గ్రామాభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తామని, రేపు దేశంలో ఎన్నడూ లేని విధంగా 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. గ్రామ సభల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మొత్తం 87 రకాల పనుల కోసం రూ.4,500కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఆ పనులకు సంబంధించి గ్రామ సభల్లో తీర్మానాలు చేస్తామన్నారు. దాదాపు 9 కోట్ల ఉపాధి దినాలతో 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కాగా, గతంలో గ్రామాల కోసం ఖర్చు చేయని నిధులపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు.

# ఎపిలో పెరిగిన దారుణాలు?

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. తాడిపత్రిలో జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ అని గురువారం తన 'ఎక్స్' ఖాతాలో ఓ సందేశం పోస్ట్ చేశారు."ఎస్పీకి సమాచారం ఇచ్చి వెళ్లినా టీడీపీ మూకలు అడ్డుకున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇంటిని తగలబెట్టాయి, వాహనాలను ధ్వంసం చేశాయి. కిందిస్థాయిలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే, నేరం చేయాలంటేనే భయపడాలంటూ పైన ఉన్న చంద్రబాబు కబుర్లు చెప్తున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏముంటుంది?" అని వైఎస్ జగన్ విమర్శించారు.

# తక్షణమే విధుల్లోకి రండి

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విదుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో కుండా చూస్తామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరువుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది. ఇదిలావుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్య సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని వెల్లడించాయి. తొలుత విధులకు హాజరుకావాలని సూచించింది సీజేఐ ధర్మాసనం. వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని సూటిగా ప్రశ్నించింది.ఆసుపత్రుల్లో వసతులు ఏ విధంగా ఉంటాయో తాము అర్థం చేసుకోగలమన్నారు సీజేఐ. గతంలో ఓసారి మిత్రుడ్ని చూడ్డానికి వెళ్లి ఓ రాత్రి అక్కడే పడుకున్నానని, అక్కడి పరిస్థితులను కళ్లతో చూడాల్సి వచ్చిందన్నారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను చేర్చాలని ఆయా సంఘాలు కోరాయి.రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందన్నది డాక్టర్ల తరపు న్యాయవాదుల వెల్లడించారు.

# తమిళనాట మరో కొత్తపార్టీ

(మొదటిపేజీ తరువాయి)

జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం. వీటి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.' అని విజయ్, పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్.. తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకించారు. ఆ సందర్భంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దళపతి.. నేడు తన పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికీ మద్ధతు ప్రకటించని విజయ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పంథాను అనుసరిస్తారనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఏదైనా పార్టీతో పొత్తు పెట్టుకుని ముందుకెళ్తారా? అనేది ఆసక్తి రేపుతోంది.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

పరామర్శించి ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఫార్మాసిటీలో జరిగింది ఒక దురదృష్టకరమైన సంఘటన. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, బాధపడుతున్నా. ఈరోజు ఈ సంఘటన నాకు చాలా బాధేసింది. మనసును కూడా కలచివేసింది. ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. గడిచిన ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేశారు. అవన్నీ బాగుచేసే కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధేస్తోంది. ఈ సంఘటన వల్ల 17 మంది చనిపోయారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. 26 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. వారితో ఒకటే చెప్పాను. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం. ఎన్నిరోజులైనా పర్వాలేదు ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందని చెప్పాం. వీరిలో ఒకరికి 57 శాతం కాలిన గాయాలయ్యాయి. అతనితో కూడా మాట్లాడాను చాలా ధైర్యంగా ఉన్నాడు. మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి. ఒకరు ప్రమాదం జరిగిన షాక్‌లో ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నారు. బాగానే ఉన్నారు. డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.. ఎట్టిపరిస్థితుల్లో వైద్యం విషయంలో రాజీపడొద్దని చెప్పాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. ఏదేమైనా ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. చనిపోయినవారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నాం. అదేవిధంగా తీవ్రంగా గాయపడినవారికి రూ.50 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.25 లక్షలు ఇస్తున్నాం. ఏమాత్రం కూడా ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా అన్నివిధాల ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటాం. విశాఖపట్నం నాకు మనసుకు దగ్గరైన సిటీ. హుదూద్ సమయంలో మేం ఏవిధంగా చేశామో అందరూ చూశారు. ఇలాంటి సిటీ విషయంలో సేఫ్టీ మెజర్స్ అంతా ప్రక్షాళన చేయాలి. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన, బాధాకరమైన సంఘటన జరిగింది. దీన్ని ఇదే చివరిది కావాలని నేను కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలకు, కుటుంబ సభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. మళ్లీ వారిని మామూలు వ్యక్తులుగా తయారు చేయాలి. మేనేజ్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం. అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ఇక్కడ నిబంధనల మేరకు ఎస్‌వోపీ అనుసరించలేదని తెలుస్తోంది. పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపట్టాలి. రెడ్ కేటగిరిలోని పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్‌వోపీని పాటించాలి. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నాం. పరిశ్రమలో ఏం జరిగింది.. లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక వచ్చాక ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టం.. శిక్షిస్తాం. బాధిత కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తున్నాం. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం'అని చంద్రబాబు తెలిపారు.

# ఉద్యోగ సంఘాలకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారని విమర్శలు ఎదుర్కుం టున్నప్పటికీ వారికి ఓ విషయంలో మాత్రం ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నిబంధనల ప్రకారం వారికి ఆ విషయంలో ఊరటనిస్తూ ఇవాళ మెమో విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ గుర్తింపు కలిగిన అన్ని ఉద్యోగ సంఘాలకు ఈ ఈ మేరకు ఊరట లభించబోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం తాజాగా ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఆగస్టు 19 నుంచి 31 వరకూ సడలిస్తున్నట్లు పేర్కొంది. ఎక్సైజ్ శాఖ మినహా 14 శాఖలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని అందులో తెలిపింది. ఎక్సైజ్ శాఖలో ఉద్యోగులకు మాత్రం సెప్టెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ బదిలీలకు అవకాశం కల్పించారు. తొలి విడతలో భాగంగా ఈ నెలలో రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, పౌరసరఫరాలు, మైనింగ్, జియాలజీ, అన్ని శాఖల్లో ఇంజనీరింగ్ సిబ్బంది, దేవాదాయశాఖ, రవాణా శాఖ, ఈఎఫ్‌ఎస్ అంట్ టీ, పరిశ్రమలు, విద్యుత్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల్లో ఉద్యోగులకు బదిలీలు మొదలయ్యాయి. అయితే వీటిలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాల ఆఫీసు బేరర్లకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఉద్యోగుల సాధారణ బదిలీల నుంచి ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్లను మినహాయిస్తూ ప్రభుత్వం ఇవాళ మెమో విడుదల చేసింది.

ఇందులో అన్ని శాఖల విభాగా ధిపతులు ఆయా గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నుంచి ఏడురకాల పత్రాలను తీసుకుని వీరికి బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వొచ్చని పేర్కొంది. ఆయా గుర్తింపు పొందిన సంఘాల ఆఫీస్ బేరర్లు తమ గుర్తింపును నిరూపించుకునేలా ఈ పత్రాలను తమ శాఖల విభాగాధిపతులకు సమర్పిస్తే బదిలీల నుంచి మినహాయింపు ఉంటుంది.

# అనధికార లే అవుట్లపై మున్సిపల్ శాఖ దృష్టి

- 50 శాతం మేర అనధవికారిక లే అవుట్లు గుర్తింపు
- కఠిన చర్యలకు ఆదేశించిన మంత్రి నారాయణ



**అమరావతి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో అనధికార లే అవుట్లపై మున్సిపల్ శాఖ దృష్టి సారించింది. అనుమతులు లేని లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పురపాలక, నగర పాలక సంస్థల పరిధిలో అనధికారిక లే అవుట్ల వివరాలను ప్రజల ముందు ఉంచాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాల్టీల్లోని లే అవుట్లలో 50 శాతం మేర అనధవికారిక లే అవుట్లు ఉన్నాయని మున్సిపల్ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. దీంతో అనధికారిక లే అవుట్ల ముందు బోర్డులు పెట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇప్పటికే వివిధ మున్సిపాల్టీల పరిధిలో అను మతులు లేని లే అవుట్ల సమాచారాన్ని ప్రకటనల రూపంలో మున్సిపల్ శాఖ వెల్లడిస్తోంది. అనధికారిక లే అవుట్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. మున్సి పాల్టీల్లోని అనధికారిక లే అవుట్లతో పాటు వివిధ అర్బన్ అథారిటీల పరిధిలో వేసిన అనధికారిక లే అవుట్ల మీద మున్సిపల్ శాఖ ఫోకస్ పెట్టిందన్నారు. అర్బన్ అథారిటీల పరిధిలో 50 శాతానికి మించి అనధికారిక లే అవుట్లు ఉంటాయని మున్సిపల్ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా గత ఐదేళ్లలో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వెలిశాయి. ముఖ్యంగా కొందరు ప్రజాప్రతినిధుల అండతో వారి అనుచరులు ఈ అక్రమ లేవుట్లు వేసి విక్రయించేశారు. ప్రభుత్వంలో ఉండటంతో అధికారులు సైతం ఎలాంటి అభ్యంతరం పెట్టలేదు. ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేశారనే ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం, అధికారులు స్పందించలేదు. శ్రీకాకుళం జిల్లా నుంచి రాయలసీమ జిల్లాల వరకు ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు రియల్టర్లు నాలా కన్వర్షన్ లేకుండానే అనధికార లేఅవుట్లు వేసి విక్రయించినట్లు తెలుస్తోంది. తెలుగు దేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రమ లే అవుట్లపై ఉక్కుపాదం మోపారు. అనుమతులు లేని లే అవుట్ల వివరాలను సేకరించాలని అధికా రులను ఆదేశించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అధికారులు అక్రమ లే అవుట్ల వివరాలు సేకరిస్తున్నారు. సామాన్య ప్రజలు అక్రమ లే అవుట్లలో కొనుగోలుచేసి మోసపో తున్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు మోసపోకుండా ఉండేందుకు కూటమి ప్రభు త్వం చర్యలు తీసుకుంటోంది. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో భారీగా అక్రమ లే అవుట్లు వెలిసినట్లు తెలుస్తోంది. ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

# ఒంగోలును మరింత అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణానికి సంబంధించి భూసేకరణపై గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.పి. మా గుంట శ్రీనివాసులు రెడ్డి రెడ్డి తో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు ఎం.పీ. మాగుంట శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ....తాను 2004లోనే ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించానని తెలిపారు. ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్టు చాలా అవసరమన్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్, ఆక్వా, పొగాకు పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు ప్రాంతాల్లో భూమిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. కారణాంతరాలవల్ల అప్పట్లో ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి ప్రస్తావించారని, ఇందులో ఒంగోలు కూడా ఉందన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ గతంలో ప్రతిపాదించిన 723 ఎకరాల భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అడ్డంకులను అధిగమించి ఒంగోలువాసుల ఎయిర్ పోర్ట్ కలను నిజం చేస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే



దామచర్ల జానార్ధన్ మాట్లాడుతూ ...ఒంగోలు నగరానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములు ఉన్నాయన్నారు. ఇలా ఉండటం ఒంగోలు వాసులకు ఎయిర్‌పోర్ట్ ఎంతో అందుబాటులో ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఒంగోలు అభివృద్ధిని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సమావేశంలో డి.ఆర్.ఓ. విశ్వేశ్వర రావు,ఆర్.డి.ఓ. జి.వి.సుబ్బారెడ్డి, కొత్తపట్నం తహసిల్దార్ మధు సూదన్ రావు,ఇతర అధికా రులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో సంక్షోభాలు

(మొదటిపేజీ తరువాయి)

సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడో స్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం.

# ఎపిపై భారీగా రుతపవనాల ప్రభావం..!

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పడమటి గాలులు వీస్తున్నాయి. మరోవైపు ఏపీపై రుతపవనాల ప్రభావం కూడా బాగా ఉంది. ఈ క్రమంలో రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు తెలుసుకుందాం.

**గురువారం:** తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

**శుక్రవారం, శనివారం :-** తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

## కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులకు సీఎం చంద్రబాబు పరామర్శ



**విశాఖపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** స్థానిక కేజీహెచ్ లో విష ఆహారము తిని చికిత్స పొందుతున్న చిన్నారులను సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పరామర్శించారు. ఇటీవల అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజ కవర్గం, కోటవురట్ల మండలం కైలాసపట్టణంలోని అనాథాశ్రమంలో ఇటీవల కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా చిన్నారులను సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పరామర్శించారు . చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని గురించి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి శివానంద్ తో మాట్లాడి చిన్నారులకు మెరుగైన వైద్యం చేయాలని సూచించారు. డ్యూటీ డాక్టర్లను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 22 :** దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్లు యూజీసీ గుర్తించింది. మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. వాటిలో ఏపీకి సంబంధించి రెండు యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. గుంటూరులోని కాకుమానివారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా.. ఈ రెండు యూనివర్సిటీలను నకిలీవిగా యూజీసీ ప్రకటించింది. ఇలాంటి నకిలీ వర్సిటీలకు డిగ్రీలు ప్రదానం చేసే అధికారం లేదని, ఈ విద్యా సంస్థలు ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లుబాటు కావని యూజీసీ పేర్కొంది. మరోవైపు యేటా యూజీసీ నకిలీ యూనివర్సిటీలను ప్రకటిస్తున్నా, ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కనీసం వాటి యజమానులను పిలిచి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళ నాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతో యథేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)

రవీంద్ర తెలిపారు. 17 మంది మృతిచెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశామన్నారు. కంపెనీ నుంచి బాధితులకు పరిహారం ఇప్పిస్తామని వివరించారు. ప్రభుత్వం తరపున కూడా సహకారం అందిస్తామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చివరి బాధితుడి వరకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో మెడికల్ కాలేజీల్లో ఒకేసారి

# మోగిన సమ్మె సైరన్

## మూడేళ్లుగా చెల్లించని పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ పై నిరసించిన శానిటేషన్ సిబ్బంది

**కోటిన్నరకి పైగా కార్మికుల జీతాల్లోంచి మినహాయించిన సొమ్మును ఖాతాల్లోకి జమ చేయని కాంట్రాక్టర్- అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు- నేటి నుండి నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు-సెప్టెంబర్ 4 నుండి నిరవధిక సమ్మె కి పిలుపు.**

**మచిలీపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** అపరిష్కృతంగా ఉన్న పి.ఎఫ్, ఈ. ఎస్.ఐ సమస్యలని నిరసిస్తూ శానిటేషన్ సిబ్బంది సమ్మె శంఖం పూరించారు. మచిలీపట్నం గవర్నమెంట్ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది, ప్రభుత్వ మెడికల్ కళాశాల శానిటేషన్ సిబ్బంది తమ పీఎఫ్, ఈఎస్ఐ నిధుల కైంకర్యాన్ని నిరసిస్తూ సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ యూనియన్ తరపున జి జి హెచ్ మెడికల్ సూపర్నెంట్ మరియు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి కి గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. మూడేళ్లుగా సదరు శానిటేషన్ కాంట్రాక్టర్ అయిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తమ జీతాలనుండి మినహాయించిన 1.5 కోట్లుకి పైగా సొమ్ముని కార్మికుల ఖాతాల్లోకి జమ చేయకుండా ఘరానా మోసానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 4వ తారీఖు వరకు సమ్మె నోటీసు గడువు 14 రోజులు ఉంటుందని, ఈలోగా తమ సమస్యలు పరిష్కారం జరగాలని అలా కాని పక్షంలో సెప్టెంబర్ 4వ తేదీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్,మెడికల్ కాలేజ్ శానిటేషన్ సిబ్బంది నిరవధిక సమ్మెకు ఉపక్రమిస్తారని తెలియజేశారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ నాలుగో తారీఖు లోపునే కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం అయ్యేలా తాను చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుంపటి జయకర్ బాబు, మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ టీ.దుర్గ భవాని, మెడికల్ కాలేజ్ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం. నీరజ, యూనియన్ లీడర్లు అపర్ణ,రమణ , వి.లక్ష్మి లు పాల్గొన్నారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 70వ జయంతి వేడుకలు

### రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణ





**మచిలీపట్నం, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సహాయ సేవా క్యాంటీన్ నందు రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చిరంజీవి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు. సహాయ ఫౌండేషన్ చేపట్టిన 15 రూపాయల భోజన ం కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పేద ప్రజల దీవెనలు, బందరు ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా కొనసాగుతుంది. దాతలు తమవంతు సహాయాన్ని అందించగలరన్నారు. ఈ కార్యక్రమం లో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా, రాధ రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు,తెలుగుదేశం బందరు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, తెలుగుదేశం నాయకులు పిప్పళ్ల వెంకన్న,బీజేపీ రాము,హరికృష్ణ, వన్నెంరెడ్డి జయరాం, కంచనపల్లి రాజు,సహాయ మహిళ విభాగం అధ్యక్షు రాలు కోన వెంకటేశ్వరమ్మ,మాజేటి లక్ష్మీకాంతం,విన్నకోట సంధ్య, సుధాబత్తుల లక్ష్మి,ఖాజా,తూము రవీంద్ర,బడుగు ఉమాదేవి, విన్నకోట సుబ్బారావు, మట్ట దత్తుడు,తుమ్మకామేశ్వరి, సామినేని మల్లికా,లక్ష్మి, హరికుమారి. వసంత కుమారి, వన్నెంరెడ్డి ప్రసాదు, సత్యనారాయణ తదితరులు పాల్గొని బుల్లెట్ ధర్మారావు ని అభినందించినారు.

## నిజ జీవితంలో కూడా ప్రజల హృదయాల్లో చిరంజీవి మెగాస్టారే

### చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు





**చిలకలూరిపేట , ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** స్వయం కృషితో భారతదేశ చలనచిత్ర పరిశ్రమలోనే మెగాస్టార్‌గా ఎదిగిన సినీనటుడు చిరంజీవి నిజ జీవితంలో కూడా ప్రజల హృదయాల్లో విజేతగా నిలిచారని కొనియాడారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒకవైపు నటన, మరోవైపు సేవా కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదం పంచడంతో పాటు అదే ప్రజలకు ఎప్పుడు అవసరమైనా నేను ఉన్నాంటూ నిలబడ్డారని అన్నారు. రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారన్నారు ప్రత్తిపాటి. పార్టీలు, ప్రభుత్వాలకు అతీతంగా అజాతశత్రువుగా అందరితో అన్నయ్య అని పిలిపించుకుంటూ అందరవాడిగా ఉన్నారని ప్రసంశించారు. గురువారం ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా చిలకలూరిపేట వీరముష్టి కాలనీలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, చిరంజీవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. చిరంజీవి పేద ప్రజల పక్షపాతి అని, పేదల జీవితాల్లో ఒక మార్పు కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి మెగాస్టార్ అని తెలిపారు. చిరంజీవి నిండునూరేళ్లు మంచి ఆరోగ్యంతో పేదల కోసం నిరంతరం ప్రజా సేవలో ఉండాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం చిలకలూరిపేట డిపో నుంచి రెండు నూతన బస్సులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇదే సందర్భంగా విశాఖ అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ఘటనపై స్పందించిన ప్రత్తిపాటి వైకాపా వాళ్లు ఇలాంటి విషాదాన్ని కూడా స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం దారుణమన్నారు. ఇది వారి స్వర్థ రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.

జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని, ఫార్మా కంపెనీలో 17 మంది చనిపోవడం చాలా దిగ్భ్రాంతికరమని విచారం వ్యక్తం చేశారు. చంద్రబాబే నేరుగా వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.కోటి చొప్పున పరిహారం కూడా ప్రకటించారన్నారు. కంపెనీ యాజమాన్యం కూడా ముందుకొచ్చి మృతులు, బాధితుల కుటుంబాలకు ఇంకా ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, ఆ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అర్హులు ఉంటే వారిని ఉద్యోగాల్లోకి తీసుకొని వారికి అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా రియాక్టర్ పేలుడుకు సంబంధించినది ఘటనలు గతంలో చాలా జరిగాయని, అవే పునరావృతం అవుతున్నాయన్నారు. ఈ రియాక్టర్ పేలుళ్లను ఎలా నియంత్రించాలి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం గానీ కంపెనీల యాజమాన్యం గానీ పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల జీవితాలు బలికాకుండా పేలుడుకు అవకాశం లేని రియాక్టర్లను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా కంపెనీల యాజమాన్యాలు కూడా ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు




**చిలకలూరిపేట ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో బాపూజీ వృద్ధాశ్రమంలో పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు టౌన్ వైడ్ మాజీ ప్రెసిడెంట్ బేరింగ్ మౌలాలి,పవన్ కళ్యాణ్ మాజీ ప్రెసిడెంట్ ఉయ్యూరు నరసింహారావు, పవన్ కళ్యాణ్ మాజీ ప్రెసిడెంట్ మైలా గణేష్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకెళ్తే పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని భారీ కేకులను కట్ చేశారు. హ్యాపీ బర్త్డే మెగాస్టార్ హ్యాపీ బర్త్డే మెగాస్టార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాపూజీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మైలా రాజేష్ పుల్లం శెట్టి చంద్రమౌళి, మెగా అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు మెగా కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోరుతూ కలిదిండి మానవతా సేవ సంస్థ శాంతి ర్యాలీ



**కలిదిండి, ఆగస్టు 22,(ఆంధ్రపత్రిక):** ప్రపంచ శాంతి కోరుతూ కలిదిండి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులుకలిదిండి సెంటర్లో ప్రపంచ శాంతి కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా సేవ సంస్థ అధ్యక్షుడు వూర శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో కొన్ని దేశాలలో యుద్ధాలు తో అశాంతి నెలకొందని, ప్రపంచమంతటా శాంతి వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో మానవత చైర్మన్ పేటేటి వివేకానంద, గౌరవ అధ్యక్షుడు మారు బోయిన రత్నరావు, జిల్లా సభ్యులు గోదావరి సత్యనారాయణ, చిట్టూరి బాలకృష్ణ, పత్తి శ్రీనివాసరావు, చెక్క జగన్ మోహన్ రావు, వెంకటేశ్వరరావు , డైరెక్టర్ నూకల శ్యామలరావు గుప్తా పాల్గొన్నారు.

## ఫార్మా సెజ్‌లో జరిగిన ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం

### మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు,ఆగస్టు 22,(ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్సియా ఫార్మా కంపెనీ రియాక్టర్ పేలుడు ప్రమాదంలో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని గంగాధర్ అన్నారు. ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రాదిస్తున్నాము. తీవ్రంగా గాయపడి, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అనే గంగా ధర్ తెలిపారు మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటుంది. అని మద్దిరాల గంగాధర్ అన్నారు.

## మిషన్ వాత్సల్యపై అవగాహన




**నూజివీడు, ఆగష్టు 22(ఆంధ్రపత్రిక ):** నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని సమావేశ మందిరంలో గురువారం మిషన్ వాత్సల్య పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏలూరు జిల్లా పిడి కే ఏ వి ఎల్ పద్మావతి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు తల్లిదండ్రులు లేని పిల్లలకు చదువుకునే అవకాశం కల్పించడమే మిషన్ వాత్సల్య పథకంగా పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యా, ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహనతో ముందడుగు వేయాలని సూచించాడు. ఐసిడిఎస్ నూజివీడు సిడిపిఓ ఎస్ వై నూరానీ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండే వరకు చదువుపైనే దృష్టి ఉండాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. నూజివీడు ఆర్డిఓ వై భవాని శంకరి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇవ్వాల్సినది బంగారం కాదని, బంగారం లాంటి భవిష్యత్తును మాత్రం బాధ్యతగా ఇవ్వాలన్నారు. మంచి చదువులతో, క్రమశిక్షణ గల జీవితంతో భవిత బంగారం కాగలదన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఏ నాగేశ్వరి, డిసిపిఓ కౌన్సిలర్ బాలస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**దర్శి(ముండ్లమూరు)ఆగష్టు 22 (ఆంధ్ర పత్రిక ):** ముండ్లమూరు మండలంలోని పోలవరం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పటాన్ సూరజ్ అనే యువకుడికి గాయాలయ్యాయి. బాపట్ల జిల్లా పర్చూరుకు చెందిన పటాన్ సూరజ్ ద్విచక్ర వాహనంపై గురువారం దర్శికి బయలు దేరాడు. మార్గమధ్యలో దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో పూరిమెట్ల నుండి అద్దంకి వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పటాన్ సూరజ్ కి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు గుంటూరుకు తరలించారు.

### ప్రజలకు ఇబ్బందుల్లేని ప్రయాణాలు అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

### చిలకలూరిపేట డిపోలో నూతన బస్సులను ప్రారంభించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** అయిదేళ్లుగా డొక్కు బస్సులు, వరస ప్రమాదాలు, వేళాపాళా లేని సర్వీసులతో పూర్తిగా గాడి తప్పిన ఆర్టీసీ తిరిగి ఇబ్బందుల్లేని ప్రయాణాలతో ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అందుకోసమే వందలాది కొత్త బస్సులు కూడా కొనుగోలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతి ఇచ్చారని, భవిష్యత్‌లో మరిన్ని వాహనాలు కూడా వాటికి జత చేర్చుతామని తెలిపారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో నుంచి రెండు నూతన బస్సు సర్వీసులను గురువారం ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం చిలకలూరిపేట నుంచి విజయవాడ, చిలకలూరిపేట నుంచి హైదరాబాద్(ఈసీఐఎల్)కు బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట బస్టాండ్ ఆవరణలో జెండా ఊపి బస్సులను ప్రార ంభించారు. అనంతరం బస్సులో కొంతదూరం ప్రయాణించి ప్రయాణికులతో మాట కలిపా రు. అనం తరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి అయిదేళు పాలించి ఆర్టీసీకి ఒక్క కొత్త బస్సు కూడా కొనకుండా ఆ సంస్థను జగన్ రెడ్డి సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రజలకు అవసరమైన రద్దీ మార్గాల్లో కూడా బస్సు సర్వీసులు రద్దు చేసి, తగ్గించి అవస్థలకు గురి చేశారన్నారు. ఆ లోటుపాట్లను సరిచేస్తూ ప్రజలకు, మరీ ముఖ్యం గా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు కొత్త సర్వీసులు కూడా ప్రవేశ పెడు తున్నామన్నారు. భవిష్యత్‌లో అవసరాల మేరకు మరికొన్ని కొత్త సర్వీసులను కూడా తీసుకుని వస్తామని ఆయన తెలిపారు

## శాంతిభద్రతలకు కూటమి ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం

### ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ కె.నాగేశ్వరరావు



**చిలకలూరిపేట, ఆగస్టు 22 (ఆంధ్ర పత్రిక):** రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేసిన వైకాపా రాక్షస పాలనను చక్కదిద్దేందుకు, ఆ అయిదేళ్లలో పెరిగిన రౌడీమూకల్ని అణిచివేసేందుకు కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సమర్థులైన అధికారులు కీలక స్థానాల్లో నియమించడం ద్వారా ముఖ్య మంత్రి చంద్రబాబు అదే సందేశాన్ని అందరికీ చేరేలా చేస్తున్నారని అన్నారు. నరసరావుపేట డివిజన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.నాగేశ్వరరావు గురువారం మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. చిలకలూరిపేటలో ప్రత్తిపాటిని కలిసిన ఆయన మొక్కను బహూకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. మరీ ముఖ్యంగా కొంతకాలంగా పల్నాడు, చిలకలూరిపేట నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై చర్చించారు. చిలకలూరిపేటలో ప్రశాంత వాతావరణం కోసం పూర్తిస్థాయిలో డీఎస్పీకి సహకరిస్తామన్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కార్యదర్శిగా వట్టెం శ్రీనివాసరావు నియామకం



**చిలకలూరిపేట, ఆగస్టు 22 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలోని కాపుల సేవా సమితి కార్యాలయంలో కాపునాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల శివ నారా యణ చేతుల మీదుగా కాపు సేవా సమితి నాయకులు వట్టెం శ్రీని వాస రావును రాష్ట్ర కాపునాడు కార్యదర్శిగా నియమిస్తూ నియమక పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో గోవింద శంకర్ శ్రీనివాస్, తోట లక్ష్మీనారాయణ అలియాస్ చినకాపు, చౌడవరపు రామారావు, తోట శ్రీనివాసరావు, తోట బ్రహ్మ స్వాములు, అచ్చుకోల మురళి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సినిమా హీరో శివ ఏనుగుల వెంకటేశ్వర్లు, జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కలిదిండి ఎస్ఐ ప్రియ కుమార్




**కలిదిండి, ఆగస్టు 22 (ఆంధ్ర పత్రిక):** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలిదిండి ఎస్సై ప్రియకుమార్ అన్నారు. కోట కలిదిండి శ్రీ సుగుణడిగ్రీ కళాశాలలో మాధికద్రవ్యాలు, పొగాకు వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలిదిండి ఎస్ఐ ప్రియకుమార్ మాట్లాడుతూ మాధికద్రవ్యాలు వాడటం వల్ల యువత వారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత డ్రగ్స్ వాడటం నిషేధించాలని, వాటిని తయారు చేయటం, అమ్మటం, తీసుకోవడం, చేరవేయటం చట్ట రిత్యా నేరమని ఇలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

ఏదైనా సమాచారం తెలిస్తే కలిదిండి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని విద్యార్థులు సూచించారు. కళాశాల చైర్మన్ కారీ రాజామణి, ప్రిన్సిపాల్ తట్టు గోళ్ళ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ముత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కాకూడదని అది చట్టరీత్యా నేరమని అన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లితండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు చదువుకునే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతురాజుఅజయ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్కెసివి ట్రస్ట్‌లో మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

## బొండా ఉమా చేతులమీదుగా ఎన్నారై గొలగాని రవికృష్ణ రు.50వేల విరాళం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 22, (ఆంధ్రపత్రిక):** పద్మ విభూషణ్ ,మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను విజయవాడ గాంధీనగర్‌లోని అనాథ వీధి బాలలకు సేవలందిస్తున్న ఎస్కెసివి చిల్డ్రన్స్ ట్రస్ట్ షెల్టర్ హోమ్‌లో అనాథ పిల్లల సమక్షంలో రాష్ట్ర చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఎన్నారై ,గొలగాని చారిటబుల్ ట్రస్ట్ (జిసిటి) చైర్మన్ గొలగాని రవికృష్ణ నిర్వహించారు. అనాథ వీధి బాలల కోసం మూడు ఆశ్రమ వసతిగృహాలు నిర్వహిస్తూ విశేష కృషి చేస్తున్నందుకు వారికి మెగాస్టార్ చిరంజీవి పేరు మీద లైఫ్ టైం డోనర్‌గా 50,000 రూపాయల విరాళంను గొలగాని చారిటబుల్ ట్రస్ట్ (జిసిటి) ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమా చేతుల మీదుగా, రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు ఎస్కెసివి పిల్లల ఆశ్రమ ప్రతినిధులకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు లకనం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మెగా అభిమాన సోదరుడు ఎన్ఆర్ఐ గొలగాని రవికృష్ణ ప్రతి సంవత్సరం మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఎస్కెసివి అనాథ పిల్లల ట్రస్ట్‌కు చిరంజీవి పేరు మీద లైఫ్ టైం డోనర్ గా విరాళం ఇవ్వడం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్కెసివిట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో కూడా గొలగాని రవి కృష్ణ తమ ఎస్ కే సి వి ట్రస్ట్ కు జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 10 వేలు నగదు విరాళం ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు చిరంజీవి పేరు మీద లైఫ్ టైం డోనర్ గా విరాళం ఇవ్వడం ఎంతో సంతోషకరమని, వారి కోరిక మేరకు ప్రతి సంవత్సరం చిరంజీవి,పవన్ కళ్యాణ్‌ల జన్మదిన రోజులలో వారిపేరిట ఆశ్రమంలోని అనాథ బాలలకు అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత నాయకులు సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, ఇల్లూరి సుగుణబాబు, జనసేన నాయకులు బొలిశెట్టి వంశీకృష్ణ, కటిక రాకేష్ నాథ్, కలిశెట్టి భాస్కర్, పటమట శేఖర్, కాళ్ళ ఆదినారాయణ, వంశీధర్, మారాసు రమణ, యుగంధర్ రెడ్డి తదితర మెగా అభిమానులు, జన సైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు



**పొన్నూరు, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం పొన్నూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీరంగా విగ్రహం దగ్గర మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల సాంబశివరావు, తోట ప్రసాద్, వీర మహిళ అరుణ శ్రీ ,యరసాని నాగభూషణం, జనసేనా పట్టణ అధ్యక్షులు కరిముల్లా, మండల అధ్యక్షులు సుబ్బారావు ,ఎలవర్తి వెంకటేశ్వర్లు సింగంశెట్టి శంకర్ మెడికల్ షాప్ పవన్, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు యన్నం నాయుడు, బిజెపి నాయకురాలు విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘ మహిళ నాయకులు మద్ది పద్మజ,ఎల్ వి. పద్మజ, మోహన్ లక్ష్మి పూజిత, లక్ష్మి, జయశ్రీ, దీక్షిత చౌదరి శ్రీనివాసరావు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులు చిలకపాటి సింహాద్రి పందిటి భాస్కర్ గోపి కొసన శ్రీనివాస్ సిద్ధ బత్తుల రామకృష్ణ బంక రవీంద్రబాబు పోలిశెట్టి విజయకుమార్ విష్ణు మొలకల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మాక్సీవిజన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 22, (ఆంధ్రపత్రిక):** ఆంధ్రుల అభిమాన నటుడు, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆటోనగర్ సమీపంలోని సనత్ నగర్ లో మాక్సివిజన్, అబ్దుల్ కలాం విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి. ఆయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో మ్యాక్సీవిజన్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ పాషా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మ్యాక్సీవిజన్ కోఆర్డినేటర్ మునీశ్వర్ ,కౌన్సిలర్ రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందికి ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయనున్నారు. అలాగే గ్లూకోమా, రెటీనా టెస్టింగ్ లు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల్ ఆప్టికల్స్ అధినేత ఆయూబ్ ఖాన్ నామమాత్ర ధరకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మదీనా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, రేకుల మసీదు అధ్యక్షులు సలావుల్లా, మసీదే ముబారక్ అధ్యక్షులు సర్దార్, మక్కా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# బంటుమిల్లిలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**బంటుమిల్లి ,ఆగస్టు 22, (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల కేంద్రమైన బంటుమిల్లి లోని లక్ష్మీపురం సెంటర్ నందు మండల జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత కృష్ణాజిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కూనసాని నాగబాబు మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో చిరంజీవికి ఎలాంటి సపోర్టు లేకపోయినా అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఏకైక తెలుగు కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు. సినీ రంగంలోనే తన ప్రతిభను చూపించడమే కాక సేవా కార్యక్రమాలను కూడా తనకు సాటి ఎవరూ లేరని నిరూపించుకున్న మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చిరంజీవి యువత కార్యదర్శి వాలిశెట్టి రామ్మూర్తి నాయుడు, చిరంజీవి యువత మండలాధ్యక్షుడు బాసిద్, ఉపాధ్యక్షుడు చిగురుశెట్టి సునీల్, మండల జనసేన అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ, జనసేన నాయకులు సుజ్ఞానం సతీష్, యడ్లపల్లి రుకేష్, పయ్యావుల నాగాంజనేయులు మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర జన్మదిన వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో గౌరవనీయులు శ్రీ సామినేని ఉదయభాను ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రముఖులు వారి స్వగృహానికి విచ్చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ముందుగా జగ్గయ్యపేట పట్టణ బాలికల ఉన్నత పాఠశాల నందు పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బాలికలు అంటే ఆదిపరాశక్తితో సమానమని ఈ మధ్యకాలంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని, పాఠశాల స్థాయిలోనే బాలికలకు వారికి వారు కాపాడుకోవడానికి కావలసిన శిక్షణను ఇప్పించవలసిందిగా మా వంతు వినతిపత్రం ద్వారా తెలియజేస్తామని జగ్గయ్యపేట పట్టణంలో, మీ కుటుంబంలో మీకు ఎటువంటి సమస్య ఏదైనా మీ రాఘవేంద్ర అన్నయ్య ఉన్నాడని ధైర్యంగా ఉండాలని కోరారు .జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరియు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.త్రిపురవరం గ్రామంలోని గో సేవ కేంద్రాన్ని సందర్శించి గోవులకు ఒకరోజు కావాల్సిన ఆహారాన్ని అందించారు.ఈ పుట్టిన రోజుకి గో సేవ చేయడం ఎంతో ఆనందం ఇచ్చిందని అభిప్రాయపడ్డారు.పలు విధాలుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,నాపై చూపుతున్న ప్రేమకు సర్వదా కృతజ్ఞత గా ఉంటానని జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధిలో మరింత దృష్టి సారిస్తామని పట్టణ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు , జగ్గయ్యపేట వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ట్రస్ట్‌కు 10,000 రూపాయలు అందజేత



**జగ్గయ్యపేట, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో అన్న ప్రసాద వితరణ చేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అనంతరం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ వార్డ్ కౌన్సిలర్ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి,నీరజ కుమారుడైన కంచరకుంట్ల రాహుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ (ట్రస్టు)కు 10,000 రూపాయలను తాతయ్య చేతుల మీదుగా నిర్వాహకులైన మైనేని రాధాకృష్ణ కి అందజేశారు.

# దళిత గిరిజనుల విద్య,ఉపాధికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

## దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్



**కొరిశపాడు, ఆగస్టు 22(ఆంధ్రపత్రిక):** ఎస్సీ ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2024-25 బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. గురువారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ బడ్జెట్ పై పౌర సమాజ ప్రతినిధుల జిల్లా సదస్సు బాపట్ల లోని ప్రజా సంఘాల కార్యాలయం నందు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరైన అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నూతన ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటుచేసి వచ్చే విద్యా సమాచారానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో 195 గురుకులాలలో రెండు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వారికి మెస్ చార్జీలు పెంపుదల చేసి పౌష్టిక ఆహారము అందించాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో నేటికీ 2018లో పెంపుదల చేసిన మెస్ చార్జీలు అమలు కావడం విచారకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలను ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ల కొరకు 12 వేల సీట్లు అందుబాటులో ఉండగా, 39,000 దరఖాస్తులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి, అంటే 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతున్నారని, వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల లను నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని, ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కొరకు ఒక బాలుర, ఒక బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నిర్మించి, అందు కొరకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుకు సెల్ఫ్ డెకరేషన్ ద్వారా కౌలు కార్డు ఇచ్చి ప్రభుత్వం అందించే 20వేల పంట ఆర్థిక సహాయం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, బ్యాంకు నుండి పంటల రుణాలు పంట నష్ట పరిహారాన్ని కౌలు రైతులకు చర్యలు తీసుకొని అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని వారు అన్నారు.

దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ డాక్టర్ బి.రమణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఎస్సీ ఎస్టీ రీసెర్చ్ స్కాలర్స్ కి ఉపకార వేతన పథకాన్ని ప్రవేశపెట్టాలని, కనీసం నెలకు 30 వేల రూపాయలు అంబేద్కర్ రీసెర్చ్ ఫెలోషిప్ పేరుతో పిలవాలని, అందుకు సంబంధించిన బడ్జెట్ ను కేటాయించి ఉన్నతమైన విద్యకు ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ డాక్టర్ దేవరపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుతీరును ఎస్.సి.ఆర్. డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరి మరియు జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం ప్రసాద్ రావు, జి రాజారావు లో మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీలకు భూమి కొనుగోలు పథకానికి సంవత్సరానికి 500 కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించి భూమి లేని ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు భూమిని ప్రభుత్వమే కొని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథకంలో ఎన్ఎస్ ఎఫ్ డి సి, అనేక సంక్షేమ పథకాలను పునః ప్రారంభించి అమల్లోకి తీసుకోరావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్ , కెవిపిఎస్ ఉపాధ్యక్షులు శరత్, ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం ,న్యాయవాదులు దగ్గుమళ్ళ కిరణ్ కుమార్, జాకాబ్ , డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు ధారా బాబురావు, నవతరం పార్టీ నాయకులు తిరుపతిరావు, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ లు నూతలపాటి శ్రీలత , వి భగవాన్ దాస్ ఏ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నియోజకవర్గంలో ఘనంగాచిరంజీవి పుట్టినరోజు వేడుకలు





**తిరువూరు, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలు తిరువూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. గురువారం తిరువూరు కృష్ణ థియేటర్లో తిరువూరు నియోజకవర్గ చిరంజీవి యువత ఆధ్వర్యంలో జరిగిన పుట్టినరోజు వేడుకల సందర్భంగా చిరంజీవి నటించిన ఇంద్ర సినిమాను తిరువూరు కృష్ణ థియేటర్ లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సినిమాను ప్రేక్షకులతో మెగా అభిమానులతో కలిసి స్వయంగా తిలకించి , కేరింతలు కొడుతూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చిత్ర ప్రదర్శన అనంతరం థియేటర్ ప్రాంగణంలో మెగా అభిమానులు, జనసైనికుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను కూడా మెగాస్టార్ చిరంజీవి అభిమానినని, తెలుగు చలనచిత్ర సీమలో స్వయంకృషితో ఎదిగి మకుటం లేని మహారాజు లాగా వెలుగొందుతున్న మెగాస్టార్ చిరంజీవి జీవితం ఎందరికో ఆదర్శమని ఎవరి సహాయ సహకారాలు లేకుండా సామాన్యుడిలాగా తెలుగు చలన చిత్ర సీమలో ప్రవేశించి అంచెలంచెలుగా తను ఎదగడమే కాకుండా తన కుటుంబం లో ఎందరో అగ్ర కథానాయకులుగా ఎదగటానికి బాటలు వేసిన వ్యక్తి చిరంజీవి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తాను ఎదుగుతూ అందరివాడుగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకొని తన అభిమాన గణాన్ని నేత్రదానం ,రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లించిన ఒకే ఒక్క కథానాయకుడు చిరంజీవి అని, అంచెలంచెలుగా ఎదిగిన చిరంజీవి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తులో చిరంజీవి అత్యున్నతమైన శిఖరానికి చేరాలని కొలికపూడి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిమానులు చిరంజీవి సేవా గుణాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు కంచి బాబి, చిరంజీవి యువత కృష్ణాజిల్లా జాయింట్ సెక్రెటరీ ఉయ్యూరు జయప్రకాష్ ,చిరంజీవి యువత తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు రామిశెట్టి జగన్, ప్రధాన కార్యదర్శి లింగినేని సుధాకర్, తిరువూరు టౌన్ చిరంజీవి యువత అధ్యక్షులు పసుపులేటి రవీంద్ర, ఉపాధ్యక్షులు తోట రామకృష్ణ, తిరువూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పర్సా పుల్లారావు,తిరువూరు టౌన్ జనసేన నాయకులు పసుపులేటి నరేష్ మిత్ర, బత్తుల వెంకటేశ్వరరావు, కస్తాల మహేష్ ,టిడిపి యువ నాయకులు మారేపల్లి వంశీ, మెగా అభిమానులు నామ నాగరాజు, వెల్పిట్ సత్యనారాయణ, సుధీర్, ఉయ్యూ శరత్, ఉయ్యూరు కోటి, తదితర జనసైనికులు మెగా అభిమానులు పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతరం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గంపలగూడెం మండలం కొనిజర్ల గ్రామానికి చెందిన ఇలవరపు వెంకన్న అనే నిరుపేదకు వారిద్దరి పిల్లల చదువు నిమిత్తం రూ. 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# యాప్ ద్వారా ప్రచార కర్తలకు అభినందన పత్రాలు



**జగ్గయ్యపేట, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** టిడిపి యాప్ లో తెలుగుదేశం పార్టీ చేసినటువంటి కార్యక్ర మాలను ఎక్కువగా పోస్ట్ చేసి మరియు వైసిపి అన్యాయాలను, అక్రమాలను ధైర్యంగా ఎదుర్కొన్న సోషల్ మీడియా వారికి మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం గుర్తించిన వారికి అభినందన పత్రాలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్స వాయి మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి , ఆల్లూరుపాడు గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగేంద్ర స్వామి ఉండీ ఆదాయం 1.5 లక్షలు



**పొన్నూరు, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామ శివారు రోడ్డు పక్కన వేంచేసి ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం పుట్ట ఉండి ఆదాయం రూ 1, 5,152 రూపాయలు వచ్చినట్లు ఆలయ మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలలో తెలిపారు.భక్తులు కానుకలుగా సమర్పించిన కానుకలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి. శ్యామల పర్యవేక్షణలో, గ్రామస్తులు, భక్తులు, సిబ్బంది, అర్చక స్వామి సమక్షమున రెండు హుండీలను తెరిచి లెక్కించగా పై మొత్తము వచ్చిందని పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ సుభానికి ఆర్థిక సాయం



**బాపట్ల ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల ప్రజాశక్తి విలేకరి సుభాని అనారోగ్యంతో గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న బాపట్ల జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. సుభానికి యూనియన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు.త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజు, కార్యదర్శి గోపిశెట్టి రాఘవేంద్రరావు, గౌరవ సలహాదారు ఉప్పాల శ్రీనివాసరావు, సభ్యులు శీలం సాగరు, మార్పు ఆనంద్, ఉన్నారు.

# చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మెగా వైద్యశిబిరం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 22, (ఆంధ్రపత్రిక):** మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం కుమ్మరిపాలెం సెంటర్ షాదీ ఖానానందు మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమం బుజ్జి ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు కేశినేనిచిన్ని , జనసేన పార్టీ పార్లమెంటు అధ్యక్షులు అమ్మిశెట్టివాసు , విజయవాడ చిరంజీవి యువత శ్యాంప్రసాద్ , కృష్ణ ప్రసాద్ విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేదలకు ఉచితంగా ఎముకల పరీక్ష, ఊపిరితిత్తులపరీక్ష, షుగర్ పరీక్షలు చేయించి అన్ని రకముల వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్ర మంలో సుమారు 300 మంది పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో రేలంగి బుజ్జి, సత్తిపండు, నల్లమల్లి ఆనందు, జూలూరు నాగభూషణం, రేలంగి నిఖిల్, రేలంగి సూర్య, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామానికి అంకితం చేసిన పూజారులు



**దేవనకొండ ,ఆగస్టు 22 ( ఆంధ్రపత్రిక ) :** దేవనకొండ గ్రామంలో కొండపై శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఉండేవి. కొండపై ఉన్న ప్రజలు కాలక్రమేన అందరు ఆచోటును వదిలి క్రిందకు వచ్చారు.దేవాలయంకు ఆవిగ్రహాలకు భద్రత లేక గడిచిన 60 సంవత్సరాలలో స్వామివారి ఉత్సవమూర్తులను ఆ దేవాలయం పూజారులు కూసూరు వంశస్థులు గ్రామంలోకి తీసుకువచ్చి వారి ఇంట్లో పూజించడం జరిగినది. కాలక్రమేనా వారు గ్రామం వదిలి వేరే చోట నివాసం ఏర్పరచుకున్నారు. అలాగే ఉత్సవమూర్తులను వారితో పాటు తీసుకెళ్లారు. ప్రస్తుతము గ్రామంలో పురాతన చెన్నకేశవ స్వామి దేవాలయమును జీర్ణోద్ధారణ చేసిన తర్వాత వారు స్వచ్ఛందంగా దేవాలయం దగ్గరకు చేరుకొని స్వామివారికి ఇక్కడ చాలా భద్రంగా ఉందని భావించి. ఆ ఉత్సవమూర్తులను తిరిగి దేవనకొండ గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయమునకు చేర్చుటకు అందరూ కలిసి సమ్మతించారు.

ఈ కార్యక్రమాన్ని శ్రావణమాసం మూడవ శనివారం రోజున ఉత్సవమూర్తులను మన పొలిమేర దగ్గర నుంచి గ్రామ పుర వీధుల గుండా దేవనకొండ కొండపై ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ పూజలు చేసి, అలాగే తిరిగి చెన్నకేశవ స్వామి దేవాలయమునకు తీసుకురావాలని గ్రామ పురోహితులు అయిన శ్రీ జి పురందరాచార్యులు వారు చెప్పడం జరిగినది. కావున ఈ కార్యక్రమాన్ని శనివారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామ ప్రజలు అందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించి,ఆనందోత్సవాలతో స్వామి వార్లను ఊరేగించాలని గ్రామ పెద్దలు,భక్తాదులు ప్రజలు కోరారు.

## స్టోర్ డీలర్ కు మద్దతుగా తహసీల్దార్‌కు వినతి



**హిందూపురం, ఆగస్టు 22 ( ఆంధ్రపత్రిక ) :** మున్సిపల్ పరిధిలోని కొట్నూరు గ్రామంలో ఉన్న1287031 నెంబర్ గల స్టోర్ డీలర్ జి. రామకృష్ణారెడ్డికి మద్దతుగా గ్రామస్తులు తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా కొట్నూరు గ్రామంలో ప్రభుత్వ చౌకధాన్యపు డిపో డీలర్ గా ఉన్న జి. రామకృష్ణారెడ్డి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రజలందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ నిత్యవసర వస్తువులు సక్రమంగా అందిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు.

20 సంవత్సరాలుగా ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదు లేకుండా బియ్యం, చక్కెర, రాగులు, గోధుమలు తదితర వస్తువులు అందిస్తున్నారు.అయితే ఇటీవల కొంతమంది స్టోర్ డీలర్ గా ఉన్న రామకృష్ణారెడ్డిని తొల గించి నూతన వ్యక్తిని నియమించాలని ప్రయత్నం చేస్తున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా మంచి డీలర్ గా పేరున్న జి రామకృష్ణారెడ్డిని తొలగించకుండా ఆయన్ని యధా విధిగా డీలర్ గా కొనసాగిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి. గౌస్, రవీంద్ర రెడ్డి, అరుణ, ముబీషర్, ఆనంద్ రెడ్డి, అశ్వత్తమ్మ ,గిరమ్మ ,గౌరమ్మ, అరుణ, గంగ రత్నమ్మ, జయమ్మ, లక్ష్మీ నరసమ్మ, జ్యోతి, ఆదిలక్ష్మమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారులుగా పనిచేయాలి

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**ఒంగోలు ,ఆగస్టు 22 ( ఆంధ్ర పత్రిక) :**ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారులుగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుంది అందుకు మీ అందరి సహకారం అవసరం అని డాక్టర్ లక్ష్మి అధికారులకు ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె ముందుకు తీసుకు వెళుతున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను పక్కన పెట్టి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి తో పాటు మౌలిక సదుపాయాల కల్పన కు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రోడ్ల అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో త్వరలో కేంద్ర నిధులు రానున్నట్లు చెప్పారు. కేంద్రం కూడా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. అందుకే మన వంతుగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యంగా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు , డ్రైన్ల నిర్మాణం తాగునీరు, సాగునీటి ని కల్పించుకునేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా పాలనకు చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు.

పనులు చేయకుండా గత ప్రభుత్వంలో కేవలం కాగితాల వరకే చేసిన పనుల బిల్లుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. తాళ్లూరు మండలంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే మొగలిగుండం రిజర్వాయర్ పనులు పురోగతిపై ఆమె అధికారులతో చర్చించారు. అదేవి ధంగా అసంపూర్తిగా ఉన్న పనులు వివరాలను అడిగి తెలుసు కున్నారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు నాయకులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు చెల్లించవద్దని, ప్రతి రూపాయి ప్రజల సొమ్ము గా భావించి పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. పారదర్శకత పాలనే ద్యేయంగా అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని అభ్యర్థించారు ప్రజా పాలనకు స్థానిక సంస్థల బలోపేతం ముఖ్యమని అందుకు ప్రజాప్రతినిధులు అందరూ కట్టుబడి పని చేయాలని హితబోధ చేశారు.ఈ కార్యక్రమం లో దర్శి నియోజకవర్గ టిడిపి నాయకుడు కడియాల లలిత సాగర్ ,తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాస రావు, ప్రజాప్రతినిధులు , జిల్లా,మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సోలార్ ఏర్పాటుకు పొలాన్ని పరిశీలించిన సీ జె యం



**ముండ్లమూరు,ఆగస్టు 22 ( ఆంధ్రపత్రిక) :** మండలంలోని శంకరాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 20 ఎకరాలలో సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు గురువారం రైతులతో ఏపీ సీపీడీసీఎల్( సీజెయం ) చీఫ్ ఇంజనీర్ డి సుబ్బారావు రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతలను అధిగమించేందుకు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా సోలార్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి విద్యుత్ సబ్ స్టేషన్కు కిలోమీటర్ దూరంలో ఉన్న రైతులు ఎకరా పొలం 30 వేల రూపాయలు కౌలు కు ఇచ్చినట్లయితే ప్రభుత్వ నిబంధనల మేరకు 30 వేల రూపాయలు కౌలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోలార్ యూనిట్ ఏర్పాటు జరిగితే మండలంలోని రైతులకు విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఒంగోలు విద్యుత్ ఎస్ సి కేజీవి సత్యనారాయణ, ఒంగోలు ఈ శ్రీనివాసరావు, ఒంగోలు డిఈ మోహనరావు, దర్శి ఈ ఈ సయ్యద్ అబ్దుల్ కరీం, దర్శి ఏ డి ఈ కే పిచ్చయ్య, ఎల్ ఐ ఎస్ సాంబయ్య, లైన్ మ్యాన్ టి రామాంజనేయులు, మండల టిడిపి అధ్యక్షులు కే శ్రీనివాసరావు, మారెళ్ళ మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, చాగంటి రాంబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేలా గ్రామసభలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా







**ఒంగోలు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**ప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేలా గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈనెల 23వ తేదీన శుక్రవారం అన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా గ్రామసభలను నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, త్రాగునీరు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణంతోపాటు పాటు వాటిని కచ్చితంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతి కుటుంబము ఎల్.పీ.జీ. గ్యాస్ వినియోగించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో భూగర్భజల మట్టం గణనీయంగా పడిపోయిన 8 మండలాల పరిధిలోని 57 గ్రామాలలో నీటిమట్టం పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉన్నదని, ఈ దిశగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, డ్వామా పీ.డీ. అర్జునరావు, జెడ్పి సిఈఓ మాధురి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కార్ కేర్ గ్యారేజీని ప్రారంభించిన ఎంపీ మాగుంట





**ఒంగోలు ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**ఒంగోలు పొగాకు బోర్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ కేర్ గ్యారేజిని ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావులు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఘన శ్యామ్, తాతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ



**అద్దంకి, ఆగస్టు 22(ఆంధ్రపత్రిక ):** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అద్దంకి నియోజకవర్గ చిరం జీవి యువత ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ గవిని రమేష్ అభిమాన సంఘం నాయకులు షేక్ కరిముల్లా భీమవరపు ప్రసాద్ దిలీప్ నాగుర్ శివ రఫీ పొంటింగ్ అల్లాబక్షు సుభాని ఖాదర్ బాషాతదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీ నివారణ చర్యలపై అవగాహన సదస్సు



**అద్దంకి, ఆగస్టు 22(ఆంధ్రపత్రిక ):**గురువారం సింగరకొండ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు కె ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన వృక్షశాస్త్రాలు విభాగాల ఆధ్వర్యంలో ఆహార కల్తీ నివారణ చర్యలు పై అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆహార కల్తీ వలన విద్యార్థులకు ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని మొదటి దశలో గుర్తించాలి అంటే ఆహారంలో కల్తీని నివారించాలి అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత రాజశేఖర్ రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు కృషి చేస్తా

### బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నాగరాజు,



**దర్శి (ముండ్లమూరు)ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణకు కృషి చేస్తానని ఎస్ఐ వై నాగరాజు తెలిపారు. నూతన ఎస్ఐ గా ఆయన గురు వారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా ఒంగో లు లో పని చేస్తున్న నాగరాజును ముండ్లమూరుకు నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపడతామన్నారు. ప్రధానంగా రైతుల పొలాల్లో విద్యుత్ వైర్లు, మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ నియంత్రణకు రైతుల భాగస్వామ్యంలో ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామాల వారిగా పర్యటించి నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, ఆగస్టు 22(ఆంధ్రపత్రిక):**మండలంలోని బొమ్మనంపాడు గ్రామ తెదేపా నేత మోటుపల్లి నాగేశ్వరరావు శ్రీమతి వెంకట సుభాషిణి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు కీర్తి నవ్య పూర్ణిమ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారుపట్టణానికి చెందిన గరికపాటి కోటేశ్వరరావు శ్రీమతి రమాదేవి దంపతుల కుమార్తె వివాహం పురస్కరించుకొని హాజరై వధువు సంధ్యారాణిని ఆశీర్వదించారుపట్టణ తెదేపా నేత గార్లపాటి శ్రీనివాసరావు శ్రీమతి రాధా రాణి దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు సునోద్ కుమార్ ను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు పట్టణంలోని కాకాని పాలెం నాకు చెందిన చెన్నుపాటి వీరాంజనేయులు శ్రీమతి రత్నకుమారి దంపతుల కుమార్తె వివాహం పురస్కరించుకుని హాజరై వధువు అలేఖ్య ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు మండలంలోని చిన కొత్తపల్లి గ్రామంలో మనం సాంబయ్య శ్రీమతి శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు వెంకటలక్ష్మిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హాలో మాల ఛలో విజయవాడను జయప్రదం చేయండి



**తాళ్లూరు , ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** ఆగస్టు 25 న నిర్వహించనున్న ఛలో హాలో మాల ఛలో విజయవాడ విస్తృత కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. తాళ్లూరు మండలంలో గురు వారం దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళ రావు, పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దార అంజయ్య లు పర్యటించి కార్యక్రమం జయప్రదం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్ తీర్పును పునః పరిశీలించాలని కోరారు. మాలల భవిష్యత్ కు ఉద్యమాన్ని ఉధృతం చెయ్యాలని కోరారు. మాల సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు, అంబేద్కర్ వాదులు భాగస్వాములు అయి ఉద్యమాన్ని ఉధృతం చెయ్యాలని కోరారు.

## తిమ్మాయపాలెం ఉపాధి గ్రామ సభకు జాయింట్ కలెక్టర్

**అద్దంకి ఆగస్టు 22(ఆంధ్రపత్రిక ):** అద్దంకి మండల ప్రజా పరిషత్ పరి ధిలోని తిమ్మాయపాలెం గ్రామ పంచా యతీ నందు జరుగు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్పెషల్ గ్రామసభ నందు జాయింట్ కలెక్టర్ బాపట్ల జిల్లా పాల్గొనెదరని అంద రు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు, అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది అందరూ గ్రామ సభకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది అద్దంకి ఎంపీడీవో దేవసేన కుమారి తెలిపారు

## శ్రీశ్రీశ్రీ మహా గణపతి స్వామివారి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న కాగిత, యడ్లపల్లి





**బంటుమిల్లి,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ మహాగణపతి స్వామి వారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొన్న పెడన నియోజకవర్గం, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు మరియు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కలిదిండి, ఆగస్టు 22,(ఆంధ్రపత్రిక):**కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మానవతా సేవా ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు ,సాన. మీనా సరస్వతి , ప్రిన్సిపాల్ కేజే పాండు రంగారావు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన తర్వాత. చదువులో మెరిట్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పుస్తకాలు, షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముఖ్యఅతిథిగా శ్యామల రావు గుప్తా , ముఖ్య అతిథులుగా వూర శ్రీధర్ పేటేటి వివేకానంద రావు ,గోదావరి సత్యనారాయణ రావు, ప్రతి శ్రీనివాసరావు ,చిట్టూరి బాలకృష్ణ , డాక్టర్ వై వెంకటేశ్వరరావు , చెక్క జగన్మోహన్రావు పాల్గొన్నారు.

## నూజివీడులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**నూజివీడు, ఆగష్టు 22, (ఆంధ్రపత్రిక ):** పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నూజివీడు పట్టణంలో ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత జాయింట్ సెక్రటరీ సత్రపు సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. నూజివీడు పట్టణంలో ద్వారకా థియేటర్లో ఇంద్ర సినిమా రీ రిలీజ్ సందర్భంగా ఇంద్ర సినిమాను భారీగా మెగా అభిమానులు తిలకించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు హాజరై ఇంద్ర సినిమాను తిలకించి అనంతరం థియేటర్ ఆవరణలో మెగా అభిమానుల సమక్షంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బర్మా ఫణి బాబు మాట్లాడుతూ తెలుగు సినీఇండస్ట్రీలో చిరంజీవి నాలుగు దశాబ్దాలుగా మకుటం లేని మహారాజుగా కొనసాగుతున్నారని చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువకులు ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో దర్శకులుగా , నటులుగా , ఇతర కళాకారులుగా కొనసాగుతున్నారని సినీ ఇండస్ట్రీలో తనకు వచ్చిన గుర్తింపును అభిమానులు తనకు ఇచ్చిన స్థాయిని గుర్తు ఉంచుకొని ప్రజలకు ఏదైనా చేయాలని తాపత్రియంతో బ్లడ్ బ్యాంకు ను, ఐ బ్యాంకు ను స్థాపించి ఎంతోమందికి ప్రాణదాత కూడా అయ్యారని కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లను ప్రజలకు అందుబాటులో ఉంచి తన సేవా గుణాన్ని తెలియజేశారని ఆయన అడుగుజాడల్లోనే అభిమానులు కూడా ఆయన పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నామని అలాగే నూజివీడులో మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా మంచి కార్యక్రమాలను నిర్వహించిన సత్రపు సుధీర్ ను అభినందించారు..

ఈ కార్యక్రమంలో నూజివీడు మెగా సీనియర్ అభిమాని కస్తూరి రాము, మెగా అభిమానులు జనసేన నాయకులు బొబ్బిలి శ్రీకాంత్, తోట వెంకటరావు, సూరిశెట్టి శివ, బజారు దుర్గాప్రసాద్, పాశం నాగబాబు, జక్కుల లక్ష్మి, బొజ్జ పవన్, రాజేష్, దుర్గ , షేక్ ఇమ్రాన్ , గొల్లపల్లి శ్రీకాంత్, గిరి తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు..

# ఎలాంటి లాభాపేక్ష లేకుండా సంగం డెయిరీ రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయం

**- పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**





**పెదకూరపాడు, ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక):** పెదకూరపాడు మిల్క్ సొసైటీ భవనంలో సంగం డెయిరీ పాల ఉత్పత్తి రైతులకు బోనస్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే 200 మంది పాడి రైతులకు 6,04,000 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే లాభాపేక్షే లక్ష్యంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో సంగం డైయిరి ఏర్పాటు చేసిన నాటి నుండి పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సంగం డెయిరీ చైర్మన్ గా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డెయిరిని అంచలంచెలుగా ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేలా కృషి చేస్తున్నారు.స్వచ్ఛమైన పాలను ప్రజలకు అందించడంతో పాటు పాల ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడంలో ఎపి,తెలంగాణా రాష్ట్రాల్లో సంగం డెయిరీ మంచి పేరు తెచ్చుకుంది.సంగం డెయిరీ కి వచ్చిన లాభాల్లో రైతులను భాగస్వాములను చేస్తూ బోనస్ ల పేరుతో రైతులకు లాభాలను పంచడం అభినందనీయం ఆయన అన్నారు.పశుగ్రాసం కోసం పన్నెండు వేల రూపాయల నగదును ఇవ్వడంతో పాటు దాణా కోసం సబ్సిడీ ఇవ్వడం,పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం అనేది గొప్ప విషయం అని సంగం డెయిరీ పక్కనే ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి పేరుతో హాస్పటల్ ను ఏర్పాటు చేసి రైతులకు యాభై శాతం సబ్సిడీతో మెరుగైన వైద్యాన్ని అందించడం ప్రశంసనీయం అని ఆయన అన్నారు .పెదకూరపాడు పరిధిలో గతంలో పాల ఉత్పత్తి అధికంగా ఉండేది ఇప్పుడు అది కొంచం తగ్గుముఖం పట్టింది.నియోజకవర్గ పరిధిలో పాల ఉత్పత్తిని పెంచేలా వ్యవహరించాలి ఆయన కోరారు సంగం డెయిరీ అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలపై రైతులు చైతన్య వంతులై పశు పోషణ అభివృద్ధికి కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో అర్థిమల రమేష్ మాజీ ఎంపీపీ గల్లా బాబురావు భాష్యం ఆంజనేయులు జాగర్లమూడి రఘు తదితరులు పాల్గొన్నారు

## ముఖద్వారా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక):** మండలంలోని గణపవరం గ్రామంలో గ్రామ ప్రధాన రహదారి ముఖద్వారం శంకుస్థాపన గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపవరానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు సుమారు 12 లక్షల రూపాయలతో గణపురం గ్రామ ప్రజలు సొంతంగా నిర్మించుకుంటున్నందుకు సంతోష ంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తేళ్ల సుబ్బారావు గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ . మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు జంపని సత్యనారాయణ కెల్లంపల్లి అచ్చయ్య గాలి బుచ్చియ జంపని శ్రీనివాసరావు జంపని వెంకటేశ్వరారవు కెల్లంపల్లి నరసింహారావు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉద్యోగులు నేత్రాలను సంరక్షించుకోవాలి

**కేంద్ర జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి**




**గుంటూరు ,ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక):** సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వున్న కార్యాలయాలలో నేత్రాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగి పై ఉందని సెంట్రల్ జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. గురువారం కన్నవారితోట లోని జి.ఎస్.టి భవన్ లో వాసన్ ఐ కేర్ సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఉద్యోగ రంగంలో కంప్యూటర్ తో అనుసంధానమైన ఉద్యోగులు వారి నేత్ర సమస్యలపై నిర్లక్షం తగదన్నారు. మానవ అవయవాల్లో నేత్రానికి ఉన్న ప్రాధాన్యం ఎంతో విలువైనదన్నారు. నేత్రదాన గొప్పదనాన్ని ఆయన చక్కగా వివరించారు. ప్రతి కార్యాలయంలోనూ ఉచిత వైద్య శిబిరాలను విరివిగా నిర్వహించి, ఉద్యోగులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందని కమీషనర్ పేర్కొన్నారు. వాసన్ ఐ కేర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా జి.ఎస్.టి ఉద్యోగులకు డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలు సూచించారు. నివారణ మార్గాలను తెలిపారు. కార్యక్రమంలో జి.ఎస్.టి అడిషనల్ కమీషనర్ మధుసూదన రెడ్డి, జాయింట్ కమీషనర్ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు నాగరాజు, జవహర్ బాబు, గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్, సురేష్, ఈశ్వర్, ఆషా, పద్మావతి, వేణు , పూర్ణ సాయి, కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు పరికరాల అందజేత



**జె.పంగులూరు ఆగస్టు 22(ఆంధ్ర పత్రిక ):** గురువారం స్థానిక భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు భవిత కేంద్రం పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించటానికి వచ్చిన డాక్టర్ ప్రియదర్శిని వారి స్నేహితుడు డాక్టర్ కర్నాటి అజయ్ కృష్ణ వారి తల్లి జ్ఞాపకార్థం 15 వేల విలువ చేసే ఆర్థోపెడిక్ ఫిజియోథెరపీ సైకిలను భవిత కేంద్రానికి ఇచ్చారు బాపనపల్లి నాగరాజు కూడా బీరు వాను భవిత కేంద్రానికి ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు సహాయం చేయడం చాలా అదృష్టంగా భావిస్తామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుల కు వచ్చిన జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ ఎం జోత్స్న మండల విద్యాశాఖ అధికారి గోగుల వీరాంజనేయులు వారు మాట్లాడుతూ చెవిటి మూగ ప్రత్యేక అవసరాల పిల్లలు చదువుకునే భవిత కేంద్రానికి డాక్టర్లు నాగరాజు సహాయం చేయడం చాలా అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు భాస్కరమూర్తి ఉపాధ్యాయులు యెహోను అరుణ పాఠశాల ఆయా తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాల కార్మికులతో పనులు చేయించడం

# చట్టరీత్యా నేరం

**కార్మిక శాఖ అధికారి మధుబాబు**



**అద్దంకి, ఆగస్టు 22(ఆంధ్రప్రతిక):** బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని కార్మిక శాఖ అధికారి మధుబాబు అన్నారు గురువారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయం నందు కార్మిక శాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఒకటి నుండి 31 వరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు ఇందులో భాగంగా అద్దంకి జోన్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు పిల్లలతో పనులు చేయించరాదని ఐదు నుంచి 14 నెలలోపు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి చదివించాలన్నారు బాల కార్మికులతో పనులు చేయించడం నేరమని బాల్యవాహాలు సాంఘిక దురాచారమని వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు తక్కువ వయసులోనే వివాహం చేయడం వలన బాలికల్లో ఎదుగుదల లోపించి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు దుకాణాల్లోనూ పరిశ్రమంలోనూ బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్య నేరం అన్నారు ఎవరైతే పిల్లల చేత పనులు చేస్తారు వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరినామ విధిస్తారన్నారు కావున బాల కార్మికులను పనులు చేయించకుండా పాఠశాలలో చేర్పించాలి అన్నారు ఎవరైనా తమ దుకాణాల్లో బాల కార్మికులను నియమిస్తే కార్మిక శాఖకు తెలియజేయగలరని కోరుచున్నాము .

## గ్రామ సభలు జయప్రదంగా నిర్వహించాలి



**బాపట్ల,ఆగస్టు 22(ఆంధ్రప్రతిక):** గ్రామసభలు జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్రామ సభలు ఈనెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండ లాలలో జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ గ్రామసభలలో ప్రజాస్వామ్యబద్ధంగా అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చ జరగాలన్నారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, మౌలిక సదుపాయాలు, నీటి వనరులు, సిసి రోడ్లు, సామాజిక అవసరాలపై చర్చ నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు గ్రామసభలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.భూములకు కాలానుగుణంగా విలువ పెరుగుతుందని, ప్రధాన గుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. సెప్టెంబర్ 15వ తేదీ లోగా భూమి ధరల పెంపుపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రస్తుత ఉన్న ధరలు, ఆయా ప్రాంతాలు వాణిజ్య సమదాయం, జాతీయ రహదారుల వృద్ధి పరిశ్రమల స్థాపనతో మార్కెట్ ధరలు పెరుగుతాయని విషయాలను పరిగణాలలోకి తీసుకోవాలన్నారు. దేవాదాయ భూములను 1948 చట్టం ఆధారంగా యాజమాన్య హక్కులు కల్పనపై దస్త్రాల పరిశీలన చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, పాల్గొన్నారు.

## చిరంజీవికి భారతరత్న ఇవ్వాలి పరిపూర్ణ మనిషికి నిలువెత్తు నిదర్శనం చిరంజీవి

**తెలుగు వాడి ఖ్యాతిని , కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఏకైక నటుడు చిరంజీవి.**

**చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆళ్ళ హరి.**






**గుంటూరు , ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక):** తెలుగు సినీరంగంలోకి ఎలాంటి నేపథ్యం లేకుండా ప్రవేశించి క్రమశిక్షణ, పట్టుదలతో ప్రతీక్షణం కష్టపడుతూ స్వయంకృషితో ఉన్నత శిఖరాలు అందుకున్న పద్మభూషణ్, పద్మవిభూషణ్, రఘుపతి వెంకయ్యానాయుడు అవార్డుల గ్రహీత మెగాస్టార్ చిరంజీవి కళారంగానికి, సమాజానికి చేసిన, చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డ్ ఇవ్వాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కేంద్రాన్ని కోరారు. గురువారం చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలో పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత చుట్టుగుంట సెంటర్లోని కళాభారతి అంధుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. తరువాత లాలుపురం జనసేన నాయకుడు కాటూరి శ్రీనివాసరావు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలకు బహుమతులను అందచేశారు. అనంతరం సుగాలి కాలనీలో రెల్లి సంఘ నేత ఉదయ్ కుమార్ , కేతావత్ పవన్ కల్యాణ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ నడకలోనూ నాట్యం చేయగల నటరాజుడు చిరంజీవి అంటూ కొనియాడారు. తన అసమాన నటనతో, తనకు మాత్రమే సొంతమైన డాన్సులతో, ఫైట్లతో కోట్లాదిమంది ప్రజల హృదయాలను కొల్లగొట్టిన నటుడు చిరంజీవన్నారు. తెలుగువాడి ఖ్యాతిని, కీర్తిని ఖండాంతరాలను దాటించిన ఒకేఒక నటుడు చిరంజీవి అంటూ కొనియాడారు. చిరంజీవికి పోటీ చిరంజీవి తప్పా ఇంకొకరు లేరని , దక్షిణ భారత సినీ రంగంలో ఒకటి నుంచి పది స్థానాలూ చిరంజీవివేన్నారు. అభిమానులను రక్తదా నం నేత్రదానం వంటి సేవారంగం వైపు మళ్లించి వారిని సేవాతాత్పరులుగా తీర్చిదిద్దిన ఏకైక నటుడు చిరంజీవి అన్నారు. కార్యక్రమాల్లో వీర మహిళలు రామిశెట్టి ధరణి, కసుకుర్తి అరుణ, బండారు రవీంద్ర, నాజర్ వలి, సోమి ఉదయ్, సంజయ్, గోపిశెట్టి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని పార్టీ కల్చర్ కేంద్రంగా మార్చాలి

**జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**



**ఒంగోలు ,ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక):** ప్రకాశం జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని హార్టీ కల్చర్ కేంద్రంగా మార్చడానికి ప్ర త్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా మండలాలవారీగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె ప్రకాశం భవనంలో హార్టీ కల్చర్, మైక్రో ఇరిగేషన్ శాఖలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.జిల్లాలో సాగవుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం, వీటి విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలు, రైతులకు సబ్సిడీపై ఇస్తున్న పరికరాలు, పథకాలపై ఆమెకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేలా రైతులకు అవసరమైన సూచనలు, సాంకేతిక సలహాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ దిశగా అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో ఉద్యాన పంటల సాగులో ప్రకాశం జిల్లా ఏవిధంగా ముందడుగు వేయాలో ఈ నెలాఖరు నాటికి ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని ఆమె చెప్పారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ఎం.హెచ్.ఒ.లు, ఎం.ఐ.ఏ.ఓ.లు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలను భవిత పాఠశాలలకు తప్పించాలి

**ఎంఈఓ గోగుల వీరాంజనేయులు**



**జె పంగులూరు, ఆగస్టు 22( ఆంధ్రప్రతిక):** దివ్యాంగ పిల్లలందరూ విధిగా పాఠశాలలకు రప్పించాలని మండల విద్యాశాఖ అధికారి గోగుల వీరాంజనేయులు జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎం జోస్నా తల్లిదండ్రులు కోరటం జరిగింది స్థానిక భవిత సెంటర్ నందు గురువారం జరిగిన ఫిజియోథెరపీ ప్రోగ్రామ్ నందు విద్యార్థులు తల్లిదండ్రులను గ్రామస్తులను ఉద్దేశించి జిల్లా కోఆర్డినేటర్ జోస్నా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ఎం ఇందిరా ప్రియదర్శిని స్నేహితులు డాక్టర్ కర్నాటి అజయ్ కృష్ణ ఎండి తమ తల్లి జ్ఞాపకార్థం భవిత సెంటర్ కు 15 వేల రూపాయల విలువ చేసే ఏరోఫిట్ ఫిజియోథెరఫీ సైకిల్ ను బాపనపల్లి నాగరాజు సాఫ్ట్వేర్ ఇంజనీర్ పదివేల రూపాయలు విలువ చేసే బీరువాను మండల విద్యాశాఖ అధికారి వీరాంజనేయులు చేతులు మీదగా భవిత కేంద్రానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు దివ్యాంగుల తల్లిదండ్రులు జడ్పీహెచ్ఎస్ స్కూల్ టీచర్లు డి భాస్కర మూర్తి ఐఆర్పిలు యెహోను శ్రీను అరుణ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీలలో ఉపాధి గ్రామసభలు నిర్వహించాలి

**ఎంపీడీవో దేవసేన కుమారి**

**అద్దంకి, ఆగస్టు22( ఆంధ్రప్రతిక):** నేడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి గ్రామసభలు నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి తెలిపారు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించిన ప్రతిపాదిక పనులు ఆమోదం గ్రామాలకు కావలసిన అత్యవసరమైన మొదలగు పనులను గురించి పంచాయతీలోని ఉపాధి గ్రామ సభ లో చర్చించి తీర్మానాలను రూపొందించాలి అన్నారు.

గ్రామస్థాయి నిర్వహణ కొరకు ప్రతి పంచాయతీకి మండల స్థాయి నోడల్ అధికారులను నియమించామన్నారు వీరు నేటి నుండి గ్రామ సభలో చర్చించే అంశాలను పర్యవేక్షించాలి అన్నారు.

## ప్రభుత్వం కొనుగోలు చేయు ధాన్యాన్ని పండించండి

**ప్రభుత్వం కొనుగోలు చేయని రకాలు పండించవద్దు- వ్యవసాయ అనుబంధ అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహణ**



**ఒంగోలు ,ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక) :** ప్రభుత్వం కొనుగోలు చేయు రకాల ధాన్యాన్ని మాత్రమే రైతులు పండించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాసరావు కోరారు. జిల్లా వ్యవసాయాధికారి వీసీ సమావేశపు మందిరంలో గురువారం వ్యవసాయ అనుబంధ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. క్రిష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాలు కురవటం వలన నాగార్జున సాగర్ ఆయుకట్టులో వరి పండించే అవకాశం ఉన్నందున రైతులు పండించటానికి అనువైన రకాలను గురించి రైతులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతపై చర్చించారు. ప్రభుత్వం కొనుగోలు చేసే రకాలైన బీపీటీ 5204, ఎన్ ఎల్ ఆర్ 33892, బిపిటి 2782, 2270, ఎంటియు 1262, 1156,1153, 1121, ఎన్ఎల్ఆర్ 34449, ఎన్ఐఎల్ఆర్-7 మొదలైన రకాలు సాగు చేసుకోవాలని శాస్త్రవేత్తలు కోరారు. ప్రభుత్వం కొనుగోలు చేయని రకాలు బుడ్డలు (సీఆర్ ఐ1009), ఎంటీయూ 1010, 1001, ఎన్ఎల్ఆర్ 145 రకాలు పండించి నష్టపోవద్దని కోరారు. ఏపీ సీడ్స్ మెనేజర్ కె బుజ్జమ్మ మాట్లాడుతూ ...రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అనవసరమైన రకాలు సాగు చేసి మోసపోవద్దని కమిటీ సభ్యులు సూచించారు. శాస్త్రవేత్తలు రమేష్, సంధ్యారాణి, వర ప్రసాద్, పౌర సరఫరా శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు

**ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా**





**ఒంగోలు ,ఆగస్టు 22 (ఆంధ్రప్రతిక) :** ప్రకాశం జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ తో కలిసి ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాలో ఉచిత ఇసుక పంపిణీ గురించి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ.. సెప్టెంబర్ 11వ తేదీన నూతన ఉచిత ఇసుక విధానం వస్తుందన్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో 4వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. అవసరమైన పక్షంలో పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్ సమీపంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక లోడింగ్, రవాణాకు సంబంధించి ఒక ఇన్ వాయిస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక లోడిం గ్ కు సంబంధించి నిర్దేశించిన సమయానికి మాత్రమే వాహ నాలు స్టాక్ పాయింట్ వద్దకు రావాలన్నారు. రవాణాకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలకు వాటి కేటగిరి వారీగా నిర్దిష్ట చార్జీలను నిర్ధారించామన్నారు. అనధికారికంగా ఇసుక తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్లు 1800 599 4599 లేదా 6281799518 అందుబాటులో ఉన్నాయని చెప్పారు.జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై పీ.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏఎస్పి కె.నాగేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో వెంకయ్య



- సెలవు దినాలు మినహా ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు భక్తులకు అందుబాటు
- వైకుంఠ క్యూకాంప్లెక్స్‌లో తనిఖీలు
- అన్నప్రసాద వితరణ కేంద్రంలో రుచికరమైన ఆహారం అందించే ఏర్పాట్లు
- భక్తులకు తగినన్ని లడ్డూలు



**తిరుమల,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో పనిచేయాలంటే శ్రీ స్వామి వారి ఆశీస్సులు తప్పక ఉండాలి. అన్నింటి కంటే పూర్వజన్మ సుకృతం ప్రధానమైంది. ఇవి అన్నింటి కలయికతో ఐఆర్ఎస్ (ఇండియన్ రెవిన్యూ సర్వీస్) అధికారి అయిన వి.హెచ్.వెంకయ్య చౌదరికి తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువు దొరకడం అదృష్టంగా భావిస్తారు ఆ సంస్థలో పనిచేసే ఉద్యోగస్థులు. ఇందులో తిరుమలలో పనిచేయడం మహాభాగ్యంగా ఆనందిస్తారు. తిరుమల శ్రీవారిని దర్శించేందుకు వచ్చే ప్రముఖులకు వసతి, దర్శనం, భక్తుల సౌకర్యాలను నిరంతరంగా పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి అధికారిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తిరుమలలో పనిచేసే ఉన్నతాధికారికి టిటిడి కార్యనిర్వహణాధికారికంటే ప్రముఖులతో సంబంధాలు ఉంటాయి. వెంకయ్య చౌదరి టిటిడి అడిషనల్ ఇఓగా పదవి చేపట్టి భక్తులకు అందుబాటులో ఉంటున్నారు. భక్తులకు తిరుమలలోని అడిషనల్ ఇఓ కార్యాలయంలో ప్రభుత్వ పనిదినాలలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు గంట కాలం పాటు వెంకయ్య చౌదరిని భక్తులు కలుసుకొని తమ అభిప్రాయాలు తెలియపరచవచ్చు. తిరుమలలోని క్యూలైన్లలో భక్తులకు అందుతున్న ఆహార ఏర్పాట్ల గురించి క్రింది స్థాయి అధికారులకు తమ సూచనలు చేయటం కాకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్లలో స్వామి వారి దర్శనానికి అధిక సమయం వేచివుండకుండా సాధ్యమైనంత వరకు వారికి త్వరితగతిన స్వామి వారి దర్శనం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇందు గురించి ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి, ఆలయ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేసేవారు. తిరుమలకు విచ్చేసిన భక్తుడు మొదట కోరుకునేది వసతి. భక్తులకు అవసరమగు వసతి సౌకర్యాల గురించి రిసెప్షన్ అధికారులకు సమన్వయ పరుచుకొని, వసతి గూర్చి భక్తులు ఇబ్బందులకు గురికాకుండా తనిఖీలు చేపట్టి అధికారులకు తగు సూచనలు చేసేవారు. కాగా శ్రీవారిని దర్శించుకున్న భక్తులు వారికి అవసరమగు ప్రసాదాలను అందించేందుకు లడ్డూ కౌంటర్లలో తనిఖీలు నిర్వహించి, భక్తులు రద్దీ పెరిగేసమయంలో లడ్డూల ఉత్పత్తులను పెంచి భక్తులకు ఇబ్బందులు లేకుండా లడ్డూల పంపిణి చేసేందుకు పోటు అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు. తిరుమలను సందర్శించిన భక్తులు తగిన వసతి కల్పించుకొని, స్వామి వారిని దర్శించి, ప్రసాదాలు పొందిన భక్తులకు తృప్తికరంగా భోజన సదుపాయాలను కల్పించాలని శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదంలో భక్తులకు ఉచితంగా కల్పించే అన్నప్రసాదంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేస్తున్నారు. ఇదే గాకుండా వైకుంఠ క్యూకాంప్లెక్స్‌లో దర్శనం కోసం వేచివుండే భక్తులకు అల్పాహారంతోపాటు పాలు ఇచ్చే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. వెంకయ్య చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో గతంలో పనిచేశారు. ఆయన హయాంలో మంగంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెరైటీస్ ఖనిజాన్ని వెలికితీయడంలో ప్రధాన పాత్రను పోషించి, బెరైటీస్ ఖనిజం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్ధవంతమైన అధికారిగా వెంకయ్య చౌదరిని గుర్తించి, తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమలకు ఉన్నతాధికారిగా నియమించారు. ఆయన పాలనలో భక్తులకు హితోధిక సేవలు అందుతున్నాయనడంలో సందేహం లేదు.





సినీ హీరో పద్మవిభూషన్ డా.మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా ఒంగోలులో క్రొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా నున్న రెడ్ క్రాస్ సొసైటీలో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాధ సుజాత, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కార్పొరేటర్ రమేష్ ఉమ్మడి ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన నాయకులు ఆదుసుమల్లి వెంకట్రావు, జడ బాల నాగేంద్రం కరిముల్లా తదితర నాయకులు చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



**తిరుమల,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** కాకినాడకు చెందిన శ్రీ ప్రసన్న కోట విరూపా పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం రాత్రి వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1,00,01,116 విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.



ఒంగోలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 వద్ద నవోదయ స్కూలుకు వెళ్ళు నీటి పైపు లైన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాధ సుజాత, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మెగస్టార్ చిరంజీవి



**తిరుమల,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):** మెగాస్టార్ చిరంజీవి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. భార్య సురేఖ, కుమార్తెతో కలిసి ఈ తెల్లవారు జామున స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆ సమయంలో వారి వెంట దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కొందరు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఉన్నారు. శ్రీవారి దర్శనం కోసం బుధవారం రాత్రి చిరంజీవి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి గెస్ట్‌హౌస్‌లో బస చేశారు. తిరుమలకు చేరుకున్న ఆయనకు టీటీడీ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ తెల్లవారు జామున మెగస్టార్ చిరంజీవి కుటుంబంతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనా నంతరం శ్రీవారి ఆలయ ప్రాంగణంలోని రంగనాయకుల వారి మండపంలో వేదపండితులు ఆశీర్వచనం పలుకగా, టిటిడి అధికారులు తీర్థప్రసాదాలను అందజేసి, స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాన్ని బహూకరించారు.




## సిద్ధార్థ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**స్థానిక మొఘల్రాజ పురంలో ఉన్న వి. పి.సిద్ధార్థ పాఠశాలలో జాతీయ అంతరిక్ష రోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి తుమ్మల శ్రీకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ఆంధ్ర లయోలా కళాశాలలో భౌతికశాస్త్ర ఉపన్యాసకులుగా పనిచేస్తు, 28 పుస్తకాలను వ్రాయటమే కాక, 200కు పైగా సైన్స్ వర్కుషాప్స్‌లలో పాల్గొని విశిష్ట అధ్యాపకులుగా బహుమతులు పొందారు. ఆర్యభట్ట అను మొదటి రాకెట్ అంతరిక్షంలోకి వెళ్లిన నాటి నుండి మన జీవన విధానంలో సైన్స్ పరంగా చాలా ఉన్నతమైన మార్పులు చోటు చేసుకున్నాయని, మనం ఉపయోగించే మ్యాప్స్, టెలివిజన్ ఛానళ్ళు మొదలైన అన్ని రకాల సమాచారాలను అందించేది సైన్స్ మాత్రమే. అటువంటి గొప్పదైన సైన్స్ ప్రశ్న ద్వారానే మొదలై నేడు అనేక ఆవిష్కరణలకు దారి తీసింది. సైన్స్ వలనే చంద్రయాన్-3 కూడా విజయవంతగా ప్రయోగించింది అని చెబుతూ విద్యార్థులకు చంద్రయాన్ రాకెట్ నమూనాలను చూపించారు. భవిష్యత్తులో భారతదేశానికి లక్షకుపైగా యువ శాస్త్రవేత్తలు అవసరమని మీరు మీకున్న సమయాన్ని వినియోగించుకుని ఆ దిశలో పయనించాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులందరు చరవాణికి బానిసలు కాకుండా తమ విద్యాశక్తిని ఉపయోగించి భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా మారాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంని సైన్స్ విభాగాధిపతి జి.శ్రీనివాసు మరియు ఆయన సహ ఉపాధ్యాయులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని మంచి స్ఫూర్తిని పొందారు.

## వైద్య విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలి

**కొవ్వొత్తులు వెలగించి నివాళులర్పించిన బాబా భక్తులు**




**విజయవాడ,(గవర్నర్‌పేట) ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**కోల్కతా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాచారానికి గురై మృతి చెందిన వైద్య విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ గురువారం లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీషిర్డి నాగసాయి బాబా, నాగమానసాదేవి మందిరంలో మహిళా భక్తులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. సాయిబాబా సచ్చరిత పారాయణం చేశారు. అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ఘటనలో మృత్యువాత పడిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరగాలని, మృతుల ఆత్మలకు శాంతి కలగాలని మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో ప్రార్ధనలు చేశారు. మృతులకు నివాళులర్పించారు. రెండు సం ఘటనలు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరినీ కలిచివేశాయని సుధాస్వామి అన్నారు.

## విజయవాడలో మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ నూతన షోరూం ప్రారంభం

**బంగారం అభరణాలపై1 గ్రాముకు 300తగ్గింపు**
**వజ్రాభరణాలపై ఒక క్యారెట్‌కు 15000 వరకు తగ్గింపు**



**విజయవాడ,ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**నమ్మకం.... నాణ్యత. నైపుణ్యతకు పేరుగాంచిన మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ నూతన షో రూమ్ గురువారం నగరంలోని రాఘవయ్య పార్కు ఎదురుగల యంజి రోడ్డు నందు ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొహమ్మద్ ఖాన్ డైమండ్, జ్యూయలర్స్ మేనేజింగ్ పార్టనర్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రారంభం అఫర్‌ను కోనుగోలు దారులకు అందిస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాలపై ఒక గ్రాముకు 300 రూపాయలు, వజ్రాభరణాలపై 15000 వరకు తగ్గిపు కు ధరలకు అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అత్యంత నాణ్యత ప్రమాణాలతో బంగారు, వజ్రాభరణాలను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు.బంగారు ఆభరణాలను లైట్ వెయిట్ ప్రత్యేకంగా తయారు చేయించి వినియోగదారులకు అందుబాటులో ఉంచి నట్లు తెలిపారు. అనేక రకాల అధునాతమైన డిజైన్లు కొనుగోలుదారుల కోసం తీసుకువచ్చినట్లు తెలిపారు. బంగారు, వజ్రాభరణాలతో పాటుగా వెండి ఆభరణాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు.



మంగళగిరి కార్యాలయంలో జరిగిన గ్రామ సభల గురించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్

ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

## వర్ధమాన పారిశ్రామికవేత్తలు సామాజిక సమస్యలను పరిష్కరించాలి

**డాక్టర్ రాజీవ్ కపూర్**

**విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దినోత్సవ వేడుకలో ప్రతిభ చాటిన వర్ధమాన పారిశ్రామికవేత్తలు**



**విజయవాడ, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక):**విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 21న ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన "ఐడియా పిచింగ్" అనే కార్యక్రమంలో 46 జట్లు నమోదు చేసుకొనగా ఉపాధ్యాయులు అందులో నుండి 30 జట్లను తుది పోటికై ఎంపిక చేశారు. న్యాయ నిర్ణేతలు పాల్గొన్న జట్ల యొక్క అద్భుతమైన ప్రతిభ ఆధారంగా గ్రాండ్ ఫినాలే కోసం 6 అగ్రశ్రేణి జట్లు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. చివరకు మూడు విజేత జట్లు విజేతలుగా నిలిచాయి, **అవి:పార్క్ ఎయిడ్-పార్కింగ్ కష్టాలను తగ్గించ డానికి ఒక విప్లవాత్మక పరిష్కారం. ఫెమ్బో-మహిళల భద్రతకు భరోసా కల్పించే అత్యాధునిక కార్యక్రమం. అభయ అడ్వకేట్ - మహిళలకు న్యాయ సహాయం అందించే సాధికార వేదిక.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ రాజీవ్ కపూర్ (స్టార్ట్ అప్స్ ప్రొఫెసర్ మరియు మెంటర్, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్శిటీ) హాజరయ్యారు. అయన మాట్లాడుతూ ఉత్పత్తి ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. మరియు వర్ధమాన పారిశ్రామికవేత్తలు వారి సృజనాత్మక నైపుణ్యంతో సామా జిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. విఐటి-ఏపి విశ్వవి ద్యాలయ వైస్.ఛాన్సలర్ డా:ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధమాన పారిశ్రామికవేత్తలను అభినందిం చారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణలు, పేటెంట్లు రంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ డైరెక్టర్ డా:అమీత్ చవాన్ మాట్లాడుతూ ఇంక్యుబేటర్ సెల్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా:శాంతకుమారి ఎస్ఎస్, డా:షైకు షాహిదా సాహెబ్, డా:కాషిఫ్ బేగ్, డా:కౌశిక్ ఎన్. భుయాన్, డా:రాజశ్రీ నాయ్, డా:సెంతమిజ్ సెల్వి, డా:నంద్రు ప్రభాకర్, డా:నవనీత కృష్ణన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com